


ఎంపీకి కృతజ్ఞతలు తెలుపుతున్న మజిద్ కమిటీ నాయకులు

ముస్లిం మైనార్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు

......వివరాలు 2లో ...



మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 3 | జనవరి | 2018 పేజీలు : 16

ఎవరికి వారే.. యమునా తీరే..

- కాంగ్రెస్‌లో కానరాని ఐక్యత
- నడిపించే నాయకుడే కరవు

2లో ...

సిద్దిపేట, జనవరి 02, మనం న్యూస్ ప్రతినిధిః- సిద్దిపేట ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట అని చెప్పుకోవటం తప్పితే సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరేమి చేసే పరిస్థితులు కనిపించటం లేదు. మదన్ మోహన్ హయాంలో వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా కళ తప్పుతోంది. ముఖ్యంగా నాయకత్వలేమి పార్టీని పట్టిపీడిస్తుందని చెప్పవచ్చు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి మితా ప్రాంతాల్లో ఈ మధ్య ఇమేజ్ కాసింత పెరుగుతూ వస్తుంటే సిద్దిపేటలో మాత్రం రోజురోజుకు మరింత అద్వాన్నంగా మారుతోందని చెప్పవచ్చు. నాయకులున్నా వారి మధ్య ఐక్యత కానరాకపోవటంతో పార్టీ అంటే అభిమానం ఉన్న పాత తరం నాయకులు గానీ, కార్యకర్తలు గానీ వీరి వెంట నడిచేందుకు ఇష్టం లేక మనస్సు చంపుకుని మంచి రోజుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ టీఆర్ఎస్ ఏజంట్‌గా ఫారూఖ్‌హుస్సేన్ పనిచేస్తున్నారని, ఫారూఖే లేకుంటే సిద్దిపేటలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపుతామని బీరాలకు పోయిన ఒకరిద్దరు నాయకులు ఇప్పుడేం చేస్తున్నారని కరుడు కట్టిన కాంగ్రెస్ వాదులు ఆరోపిస్తున్నారు. తలో పది మందిని వెంటేసుకుని ప్రెస్‌మీట్లు నిర్వహించటమో... సిద్దిపేట మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే నాయకులకు స్వాగతం పలకటం తప్పితే సిద్దిపేటలో నాయకులమని చెప్పుకునే వారు కార్యకర్తలసంక్షేమం కోసం కానీ, పార్టీ అభివృద్ధి కోసం కానీ పనిచేసిన పాపాన పోవటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటికి కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఉన్నప్పటికి వారం దరిని ఏకతాటికి పైకి తీసుకువచ్చి తామున్నామనే భరోసాను ఇక్కడున్న నాయకులెవ్వరూ ఇవ్వలేకపోతున్నారు.కొంతమంది ఇప్పటకీ పార్టీలో టీఆర్ఎస్ ఏజంట్లుగా పనిచేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

నాయకత్వలేమి

నియోజకవర్గంలో అందరిని ఏకం చేసే నాయకుడు లేకపోవటం మూలంగానే కాంగ్రెస్ మరింత పలుచన అవుతోంది. సిద్దిపేటలో పేరుకు పది మంది వరకు నాయకులున్నా ఏ ఒక్కరూ కూడా భాధ్యతతో ఖర్చులను భరించి కార్యక్రమాలను నిర్వహించే స్థితిలో లేకపోవటం ఇక్కడ పార్టీకి పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. ఇటీవల చింత మండక గ్రామంలో రైతు ఆత్మహత్య చేసుకుంటే గతంలో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రావణ్‌కుమార్‌రెడ్డి రూ.1 లక్ష సహాయాన్ని అందించాడు తప్పితే తామే నియోజకవర్గానికి దిక్కు, తమకే టిక్కెట్టు అంటూ మాట్లాడే వారిలో ఏ ఒక్కరూ కూడా పరామర్శించి పది రూపాయలు సహాయం చేసిన పాపాన పోలేదు. జిల్లాల ఏర్పాటు అనంతరం సిద్దిపేట జిల్లాకు ఫలానా వారిదే బాధ్యత అంటూ స్పష్టమైన ఆదేశాలు కూడా రాకపోవటం పార్టీ బలహీనానికి కారణమని చెప్పవచ్చు. తీరాపార్టీ కోసం కష్టపడి ఖర్చు పెట్టుకుని కార్యక్రమాలు నిర్వహించినా చివరకు టిక్కెట్టు లభిస్తుందా లేదా అనుమానం కూడా నాయకులను వెంటాడుతుండ టంతో కార్యక్రమాల నిర్వాహాణకు వెనుకాడుతున్నారని చెప్పవచ్చు. గతంలో టిక్కెట్టు పొందిన వారు పత్తా లేకుండా పోవటం, స్థానికంగా ఉన్నప్పటికి కార్యక్రమాల నిర్వాహాణకు సుముఖంగా లేకపోవటంతో పార్టీ ఇక మారదని, అలాంటప్పుడు కార్యకర్తలను కాపాడుకునే క్రమంలో

ఇ-ఆఫీస్‌గా మారనున్న పోలీస్ కమిషనరేట్

- నేటి నుంచి జిల్లాలో పోలీస్ యాక్ట్
- పోలీస్ కమిషనర్ శివకుమార్



కేకు కట్ చేస్తున్న పోలీస్ కమిషనర్

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః

త్వరలోనే సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ కార్యాలయం ఇ-ఆఫీస్‌గా మారనుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ వి. శివకుమార్ తెలిపారు. మంగళవారం సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో కార్యాలయ ఏఓ, సూపరిండెంట్‌లు, సిబ్బంది కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపి శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని, 2018 సంవత్సరంలో మరింత టెక్నాలజీ ఉపయోగించి కమీషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కమీషనరేట్‌లో ఉన్న హోంగార్డు నుండి అధికారుల వరకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిద్దిపేట జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, సెక్రటరీ రాజేశం, అర్బన్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, రూరల్ అధ్యక్షులు అతిక్, హైమద్, జిల్లా అధ్యక్షులు సురేందర్‌లు కమీషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ప్రభాకర్, నర్సింహారెడ్డి, ఏఓ ఈశ్వర్, సూపరిండెంట్‌లు రామారావు, వెంకటేశం, మోహనప్ప, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు 2లో ...

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యంత్రాంగం



శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు

మెదక్ , జనవరి 2 , మనం న్యూస్ :

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు తమ విధులను బాద్యతాయుతంగా పని చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ భారతి హోలికేరికి జాయింట్ కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ రాములు నూతన సంవత్సరం శుబాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను అందుకోవడంలో జిల్లాలోని అధికారులు , ఉద్యోగులు కృషి చేశారని అన్నారు.అదే స్పూర్తితో కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో నిలిపే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.రెవేన్యు శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు భూ ప్రక్షాళణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని అదే స్పూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కృషి చేయాలన్నారు.విధితో పాటు కుటుంబంతో కూడా సమయం గడిపి వారి ఆనందాల్లో పాలు పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు లక్ష్మి నారాయణ , కోటాజి , జయరాజ్ , వెంకట్ రెడ్డి , రెవేన్యు అధికారులు యాదగిరి , మహేందర్ గౌడ్ , చరణ్ తో పాటు టిఎన్‌జివో నాయకులు , వ్యవసాయ అధికారులు , వైద్యధికారులు తదితరులున్నారు.

అనాథకు ఆసరా

- నిత్యం రెండు పూటలా ఆహారం
- మతిస్థిమితం లేని అనాథకు బట్టలు పంపిణీ
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దుబ్బాక జెడ్పీటీసీ

2లో ...



లచ్చక్కకు దుస్తులు అందజేస్తున్న జెడ్పీటీసీ

ఇ-ఆఫీస్‌గా మారనున్న పోలీస్ కమిషనరేట్



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



-నేటి నుండి జిల్లాలో 30 యాక్టు అమలు

జిల్లాలో నేటి నుండి ఈనెల 31వ తేది వరకు 30, 30 (ఎ) పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని పోలీస్ కమీషనర్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ముందస్తుగా ఏసిపి అనుమతి తీసుకొని ఆ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, అనుమతి లేకుండా ఆ కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

2018 పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలేండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేగోడ్ , జనవరి 2 , మనం న్యూస్ః

మండల కేంద్రమైన రేగోడ్‌లోని పిఆర్‌టియు టీచర్ యునియన్ ఆధ్వర్యంలో మంగళవారం పిఆర్‌టియు 2018 నూతన సంవత్సర క్యాలేండర్‌ను ఎంఈఓ అశోక్ రావు , గ్రామ సర్పంచ్ సునిత నారాయణ , ఎయస్ఐ నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు అంజిబాబు , ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాస్ , పిఆర్‌టియు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం యాదవ్ , రేగోడ్ , గజవాడ ఉన్నత పాఠశాల కాంప్లేక్స్ ప్రదానోపాధ్యాయలు లక్ష్మణ్ , మోహన్ కుమార్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు జే.రాజు , ఎ.సాయిలు , ఉపాధ్యాయ బృంధం తదితరులు పాల్గోని క్యాలేండర్‌ను ఆవిష్కరించారు.

ఎవరికి వారే యమునా తీరే..

ఆర్థికంగా నష్టపోవాలన్న భావన కూడా నాయకుల్లో నెలకొన్నట్లు తెలిసింది.

ఇప్పటి వరకు ఒక్క కార్యక్రమం లేదు........

గత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలో కనీసం ఒక్క కార్యక్రమాన్ని కూడా స్థానిక నాయకులు నిర్వహించ లేకపోయారు. 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికూడా ఒక్క సమావేశాన్ని నిర్వహించలేదని, అలాంటప్పుడు తామేందుకు నిర్వహించాలన్న అభిప్రాయాన్ని మిగతా నాయకులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తే కార్యక్రమాల నిర్వాహణకు వెనుకాడుతుంటే తామెందుకునిర్వహించాలని భావించటం, ఎవరి వారుగా వ్యవహరించటంతో పార్టీ రోజురోజుకు అబాసుపాలవుతుంది. ఇప్పటికైనా అధిష్టానం జిల్లాఅధ్యక్షుడిగా అవకాశం కల్పించటంతో పాటు 2019 అభ్యర్థిగా అవకాశం ఇస్తామని స్పష్టమైన హామి ఇవ్వటం ద్వారానే పార్టీకి మంచిరోజులు వస్తాయన్నఅభిప్రాయం వ్యక్తమవుతోంది.

పట్టణ అధ్యక్షుడిగా కార్యక్రమాలు......

ఎవరెలా ఉంటూ వస్తున్నప్పటికి పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షులుగా కొనసాగుతున్న లక్కరసు ప్రభాకర్‌వర్మ గతంలోనుండి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాడు. ఎవరూ కార్యక్రమాలకు హాజరైనా కాకపోయినా పది మందితోనైనా కార్యక్రమాలను నిర్వహిస్తూ కాసింతైనా పార్టీ పరువును కాపాడుతున్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటీవల ఇతర పార్టీలకు చెందిన వారికి పార్టీ కండువాలు కూడా పార్టీ బలోపేతానికి చేస్తున్న ప్రయత్నం మున్ముందు కూడా కొనసాగుతా లేదా అనుమానాలు కల్గుతున్నాయి.

ఏకం కాకుంటే అంతే సంగతులు.....

2019 ఎన్నికలకు సమయం ఒక వైపు ముంచుకొస్తుంటే మరోవైపు సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు బద్దకాన్ని వీడటం లేదు. సిద్దిపేటలో తామే దిక్కు అని చెప్పుకునే తాడూరి శ్రీనివాస్‌గౌడ్, గుడూరి శ్రీనివాస్, లక్కరసుప్రభాకర్‌వర్మ, చొప్పదండి చంద్రశేఖర్, దేవులపల్లి యాదగిరిలు వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహిస్తుండటంతో ఎవరు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా ఏకం కాకుంటే పార్టీమరింత హీనస్థితికి దిగజారటం ఖాయమని కాంగ్రెస్‌లోని కార్యకర్తలే భావిస్తుండటం గమనార్హం.

అనాథకు ఆసరాగా

దుబ్బాక, జనవరి 2, మనం న్యూస్ః ఎవరికివారే... యమునాతీరుగా సాగే ఈ జీవన విధానం...లో, బిజీ బిజీగా ఉండే ఓ ప్రజాప్రతినిధి తన మానవతా హృదయంతో ఓ మతిస్థిమితం లేని అనాథ మహిళను ఆదరించింది... అక్కున చేర్చుకుంది... అన్నీ తానై నిలుస్తుంది. దుబ్బాక జెడ్పిటిసిగా ప్రజలకు సేవలందిస్తున్న వేల్పుల గౌతమి మహేష్ తన మానవతా హృదయంతో మతిస్థిమితం లేని, తెలంగాణ అనే పదం వింటేనే ఎగిరి గంతేసే ఒక అనాథ మహిళకు అన్నీ తానై నిలుస్తుంది. దుబ్బాకలో రోడ్లపై తిరుగుతున్న లచ్చక్క (తెలంగాణ లచ్చక్క) పరిస్థితిని చూసి చలించిపోయింది. ఎంతో కాలంగా దుబ్బాకలో ఎక్కడ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టినా అక్కడకు రెక్కలుకట్టుకొని వాలిపోయే లచ్చక్కకు దేవుడు మతిస్థిమితం ఇచ్చాడు కానీ, తెలంగాణ అంటే పులకించిపోయే మంచి మనస్తత్వం ఇచ్చాడు. అలాంటి లచ్చక్క నేడు చలికి వణుకుతూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్న సంగతిని గమనించి మంగళవారంనాడు ఆమెకు స్వెటర్స్, చీరలు, కావాల్సిన సామాగ్రిని స్వయంగా తానే అందజేసి అందిరికీ ఆదర్శంగా నిలిచింది. అంతేకాకుండా లచ్చక్కకు కడుపునిండా ఆహారం అందించడానికి కూడా నిర్ణయించుకొని ప్రతి నిత్యం లచ్చక్కకు కడుపునిండా రెండు పూటలా ఆహారం సమకూర్చుతుంది. అందరూ ఉన్నా సొంతవారినే పట్టించుకోని ఈ రోజుల్లో తన మానవతా హృదయంతో తెలంగాణ లచ్చక్కను ఆదరించిన దుబ్బాక జెడ్పిటిసి వేల్పుల గౌతమిమహేష్ నేడు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో కాల్వ నరేష్, రవి, ఇస్తారిగల్ల స్వామి, కార్గిల్ శ్రీనివాస్‌రెడ్డి, పండు, కుమార్, కృష్ణ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రెడ్ మారోజు వీరన్న విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

– సిపియుఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి మోతె రాజన్న



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

దుబ్బాక, జనవరి 2, మనం న్యూస్ః హైదరబాద్ ట్యాంక్‌బండ్‌పై కామ్రేడ్ మారోజు వీరన్న విగ్రహం ఏర్పాటు చేయాలని సిపియుఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి మోతె రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో కుల, వర్గ పోరాట సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న 56వ జయంతి ఉత్సవాల కరప్రతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేది నుండి ఈనెల 31 వరకు బహూజన ప్రజాస్వామ్య విప్లవోద్యమ రథసారథి అయిన కామ్రేడ్ మారోజు వీరన్న జయంతి ఉత్సవాలు నిర్హించుకోవాలని ఆయన ప్రజాస్వామికవాదులకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా సిపియుఎస్ఐ పార్టీని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా బలోపేతం చే సేదిశగా కృషి చేయాలన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిన కామ్రేడ్ మారోజు వీరన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడంతోపాటు పాఠ్య పుస్తకాలలో ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా బోధించేందుకు ముద్రణలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ చెప్యాల యాదగిరి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి పోతుగంటి రాంచంద్రం, మెదక్ జిల్లా కార్యదర్శి చింతల నర్సింలు, జిల్లా నాయకులు రవి, రాజన్న, బి. కిషన్‌లు పాల్గొన్నారు.

ఈ విద్యాసంవత్సరంలో కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెట్టాలి

– టిఎస్‌యుటిఎఫ్ 2018 క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేగోడ్ , జనవరి 2 , మనం న్యూస్ , 2018 సవంతసంలో ప్రభుత్వ విధ్యను పటిష్టం చేసే విధంగా ప్రభుత్వం చూడాలని అంతే కాకుండా కామన్ స్కూల్ విధానాన్సి ప్రవేశ పెట్టాలని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు , కార్యదర్శులు నాగయ్య , అశోక్‌లు అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన రేగోడ్‌లోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో టిఎస్‌యుటిఎఫ్ 2018 క్యాలేండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని లేని యేడల పోరాటాన్ని ఉద్రిక్తం చేస్తామని అన్నారు.అంతే కాకుండా పండిత్ , పిఈడిల అప్‌గ్రేడేషన్ వెంటనే చేసి ఈ వేసవి కాలంలో ఉపాధ్యాయుల బదిలీలు , ప్రమోషన్ చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మండల కార్యదర్శి రాజు , గంగారం , జెడ్పిహెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మణ్ , ఉపాధ్యాయులు సాయిలు , విఠల్ నాయక్ , హనుమండ్లు , వీరయ్య , సిఆర్‌పి సంతోష్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

ముస్లిం మైనార్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు

దుబ్బాక, జనవరి 2, మనం న్యూస్ః ఇచ్చిన మాట కు కట్టుబడి ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లచ్చపేట ముస్లిం మైనార్టీ నాయ కులు అన్నారు. మంగళవారంనాడు లచ్చపేట ముస్లిం మై నార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ గతంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దు బ్బాక పర్యటనలో ఉన్నప్పుడు లచ్చపేట ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలని కోర గా అందుకు సానుకూలంగా స్పందించి నిధులు మంజూ రు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అదే విషయమై ఇటీ వల కమ్యూనిటీ హాల్‌కు రూ. 5 లక్షలు మంజూరు చేయ డం చాలా సంతోషంగా ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబ డి, ప్రజల సంక్షేమం కోసం పరితపించే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకుడిగా ఉన్నందుకు గర్విస్తున్నామన్నారు. ఎంపిని కలిసివారిలో లచ్చపేట మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి. సలీం, ఉపాధ్యక్షులు ఎండి. అల్తాఫ్, ఎండి, అలీం, ఎండి, హుస్సేన్‌లు ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పూజలు చేస్తున్న స్వాములు

పెద్దశంకరంపేట , జనవరి 2 , మనం న్యూస్ , స్వామియే శరణం అయ్యప్ప అంటు శరణు ఘోషలతో పేట మారుమ్రోగిపోయింది. అయ్యప్ప భక్తులు చేపడుతున్న పడి పూజ కార్యక్రమాలు అందరికి ఆకట్టుకున్నాయి.అయ్యప్ప భజనలు , కీర్తనలతో సందడి నెలకోంది.మంగళవారం పేటలోని ప్రియాంక కాలనీలో గురుస్వామి రామచంద్రా చారి ఆధ్వర్యంలో భానుగౌడ్ స్వామి ఇంట్లో పడి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు , అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

ప్రారంభమైన శివ దీక్షలు



శివ స్వాములు

పెద్దశంకరంపేట , జనవరి 2 , మనం న్యూస్ , పేట మండలంలో శివ ధీక్షలు ప్రారంభమయ్యాయి.సోమ , మంగళవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు శివ మాలాధరణ చేపట్టారు.పేటలోని విఠలేశ్వరాలయంతో పాటు కోప్పోల్ ఉమా సంఘమేశ్వర దేవాలయంలో గురుస్వాములు భాస్కర్ , సంగప్పలు , మాలాధరణ చేపట్టారు.శివరాత్రి భక్తులు ధీక్షలు చేపట్టానున్నారు.

యాసంగికి నీటి విడుదల

పుల్కల్, జనవరి 2 (మనం న్యూస్)ః రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఆశ నెరవేరపోతుంది. నేడు ఉదయం 11 గంటలకు యాసంగి పంటలకు నీటిని విడుదల చేసేందుకు అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్ వస్తున్నారని సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్ తెలిపారు.

కలెక్టర్‌కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



కలెక్టర్ మాణిక్ రాజ్ కణ్ణన్‌కు మొక్కను అందిస్తున్న సర్పంచ్

హత్నూర, జనవరి 2 (మనం న్యూస్)ః నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం హత్నూర సర్పంచ్ బాది జయశ్రీ–శివశంకర్ రావు జిల్లా కలెక్టర్ మాణిక్ రాజ్ కణ్ణన్‌కు మొక్కను బహూకరించారు. నూతన సంవత్సరంలో పరిపాలన అంతా శుభప్రద ంగా సాగాలని కలెక్టర్త్ కోరినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమె వెంట తెరాస నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది

– కష్టపడి పనిచేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించిన ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతు పుష్పగుచ్ఛం సమర్పింస్తున్న దృశ్యం



ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డితో కేకును కట్ చేయిస్తున్న జిల్లా పోలీసు సిబ్బంది

సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్ బ్యూరోః నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కి కేక్ కట్ చేయించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అందరూ కష్టపడి పనిచేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఓ షేక్ హైదర్, డిపిఓ డ్రిస్టిక్ ప్రెసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ సలీం, జాయింట్ సెక్రెటరీ సంతోష్ సింగ్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వాల్యా నాయక్, ట్రెజరర్ సౌజన్య, సూపరింటెండెంట్ సిరాజుద్దీన్, ఎస్‌బి ఎస్ఐ దశరథ్, తదితరులు పాల్గొన్నారు.


పోస్ట్‌మెన్ నజీర్ అహ్మద్‌కు ఘన సన్మానం

హత్నూర, జనవరి 2 (మనం న్యూస్)ః మండల కేంద్రమైన హత్నూరలో ఇప్పటి వరకు తంతి తపాలా శాఖలో విధులు నిర్వర్తించిన నజీర్ అహ్మద్క్ మంగళవారం దౌల్తాబాద్ల్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన నజీర్ అహ్మద్‌ను శాలువా, పూలమాలలతో ఆయన సహోద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట ఎస్‌పీఎం వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇవాళ మనం ఆస్వాదిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగం లేని రజుల్లో తంతి తపాలా శాఖ ప్రజలకు అందించిన సేవల్లో నజీర్ అహ్మద్ కృషి శ్లాఘనీయమన్నారు. గత ముప్పై ఏళ్లకు పైగా సైకిల్ పైనే క్రమం తప్పకుండా విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్న నజీర్ అహ్మద్ ఇప్పుడు పదవి విరమణ పొంది ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనేయులు సభాధ్యక్షత వహించగా మెయిల్ వర్కర్ ఆజంబాబు, సిబ్బంది చందర్ రావు, లక్ష్మీనారాయణ, రమేష్, రాజెందర్, అనూష, యాదమ్మ పాల్గొన్నారు.



పోస్ట్‌మెన్ నజీర్ అహ్మద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బస్వాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న వైద్యుడు

పుల్కల్, జనవరి 2 (మనం న్యూస్)ః మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం 324 పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశామని పశు సంపద సహాయకుడు ఫజారుల్లా హుస్సేన్ తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న దష్ట్యా పశువులు అనారోగ్యం పాలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బుధవారం ముదిమాణిక్యం, ఎస్. ఇటిక్యాల గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హత్నూర, జనవరి 2 (మనం న్యూస్)ః హత్నూర పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్సై రాజేష్ నాయక్‌ను శాలువా, పూలమాలల తో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత కొత్తగా విధుల్లోకి చేరిన ఏఎస్సై వీరయ్యను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరిగుంతం క్రిష్ణ శ్యాం, రాము, సందీప్, హరిబాబు, శ్రీకాంత్, ఫయాజ్, గణేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సదావకాశాన్ని వినియోగించుకోవాలి

వ్యవసాయాధికారిణి ఫణీ మాధవి

పుల్కల్, జనవరి 2 (మనం న్యూస్)ః మండల పరిధిలోని రైతులు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వ్యవసాయ శాఖా. దికారిణి ఫణి మాధవి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి తాడిపత్రిలు వచ్చిన సందర్భంగా ఆమెపై విధంగా మాట్లాడారు. అలా గే తాడిపత్రిలు కావాల్సిన రైతు లు పట్టేదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు వివరాలు తీసుకొని నేరుగా కార్యాలయానికి రావాలని సూచించారు.

స్వచ్ఛమైన సిద్దిపేటగా మారుద్దాం

- ట్యాంక్‌బండ్ మనందరిది.. స్వచ్ఛత పాటించండి - కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బంది



మినీట్యాంక్‌బండ్‌పై పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః కోమటిచెరువు సందర్శనకు వచ్చే ప్రజలు చెత్తాచెదారం కిందపడవేయకుండా ఏర్పాటు చేసినటువంటి డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, స్వచ్ఛ సర్వేక్షన్ 2018 నోడల్ అధికారి లక్ష్మణ్‌లతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ 2018పై కోమటిచెరువు



సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మినీ ట్యాంక్‌బండ్ సందర్శనకు విచ్చేసిన ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం అడ్వెంచర్ పార్కులో జరుగుతున్న పనులను సమీక్షించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



-కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ సిబ్బంది

ఈ నూతన సంవత్సరం సిద్దిపేట మరిన్ని విజయాలను సాధించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో ఆర్‌ఐ కృష్ణ, కనకయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ , బాలకృష్ణ,శ్రీనివాస్‌రెడ్డి,రఘువరణ్,రామకృష్ణలు ఉన్నారు.

ప్రజల గుండెల్లో కేసీఆర్‌కు చిరస్థానం

- శ్రీ చక్ర సేవా సమితి కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

దుబ్బాక, జనవరి 2, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని శ్రీ చక్ర సేవా సమితి వ్యవస్థాపకులు కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో శ్రీ చక్ర సేవా సమితి 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమాట ప్రకారం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు అందించి రైతుల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దుబ్బాకలో విద్యనభ్యసించి దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుండడం ఎంతో సంతోషకరమన్నారు. కొంత మంది ప్రతిపక్ష నాయకులు ప్రజలను మోసగించేందుకు మళ్ళీ తెరపైకి వస్తున్నారని, అలాంటి నాయకులకు బుద్ధిచెప్పేందుకు టీఆర్‌ఎస్ కార్యకర్తలు కంకణం కట్టుకోవాలన్నారు.

-సీనియర్ నాయకులకు సన్మానం



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బాల్య మిత్రుడు, టీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ చక్ర సేవా సమితి వ్యవస్థాపక అద్యక్షులు వెంకటనర్సింహారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ఉద్యమానికి రాజమౌళి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ నరేష్, ఇస్తారిగల్ల ఎల్లం, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, దుబ్బాక మండల ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

టీమాస్ సదస్సును జయప్రదం చేయండి

టేక్మాల్ , జనవరి 2 , మనం న్యూస్ , ఈ నెల 7 వ తేదిన నిర్వహించే టేక్మాల్ మండల టి మాస్ సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు.టేక్మాల్ మార్కెట్ ఆవరణలో మండల సామాజిక , ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దళితులకు , నిరుద్యోగులకు , కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు , విద్యార్థులకు ఇచ్చిన హామిలను గాలికి వదిలేశారని ఆవేధన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికై , స్థానిక సమస్యల పోరాటానికై టి మాస్‌గా ఏర్పడి ప్రజా , సామాజిక సంఘాల సమస్యలే ఎజేండాగా పని చేస్తున్నామన్నారు.టేక్మాల్ మండల కేంద్రంలో 7వ తేదిన జరిగే టి మాస్ సదస్సుకు రైతులు, అన్ని సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ఝరాసంగం, జనవరి 2, మనం న్యూస్ఃమొట్టమొదటి భారతీయ ఉపాధ్యాయురాలుగా పేరొందిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పూలే జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలను స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞాన్‌జ్యోతి మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా అధ్యక్షుడు రత్నం చేతుల మీదుగా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సావిత్రి బాయి పూలే అనాటి కాలంలో సమాజానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంటు నాగన్న, ఇర్ఫాన్, ఉపాధ్యాయులు రమేష్, సుజాత, హేమలత, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతి అందిస్తున్న దృశ్యం

కొండపాకలో ఏసీపీ విచారణ

కొండపాక, జనవరి 2, మనం న్యూస్ః మండల కేంద్రమైన కొండపాకలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన అల్లర్ల సందర్భంగా గజ్వేల్ ఏసిపి బాలాజీ నాయక్ విచారణ చేపట్టారు. నాలుగు రోజుల క్రితం రెండు కులాల మధ్య చెలరేగిన అల్లర్లకు సంబంధించి ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. ఘర్షణ సందర్భంగా జరిగిన ఫిర్యాదుల మేరకు మంగళవారంనాడు ఏసిపి గ్రామానికి చేరుకొని పలువురిని విచారించారు.

నేడు రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేలంపాట

దుబ్బాక రూరల్, జనవరి 2, మనం న్యూస్ః దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి మాగమాస జాతర ఈనెల 16వ తేదిన ప్రారంభం కానున్నందున ఆలయ సమీపంలో నూనె గురుగులు, పుట్నాలు, ప్యాలాలు, లడ్డు, పులిహోర ప్రసాదానికి సంబంధించిన బహిరంగ వేలంపాట 3/1/2018 బుధవారం నాడు మధ్యాహ్నం 12ః30 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో రామలింగేశ్వర స్వామి సన్నిధిలో బహిరంగ వేలంపాట నిర్వహించబడుతుందని ఆలయ ఈఓ శ్రీనివాస్‌శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు కొబ్బరికాయలు, నూనె గురుగులు, ప్యాలాలు, పుట్నాలు, పులిహోర, లడ్డు, సైకిల్ మోటారు పార్కింగ్ వాటికై రూ. 5 వేల దరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవల్సిందిగా కోరారు. వేలంపాటలో చేజిక్కించుకున్నవారు ఆలయ కమిటీ తీర్మాణం మేరకే విక్రయించాలని వారు తెలిపారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి



జగదేవ్‌పూర్, జనవరి 2, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ రాజా రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం లాగానేత ఈ సంవత్సరంలో కూడా అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. అనంతరం పాఠశాలలో కేకు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కనకయ్య, వైస్ ఛైర్మన్ లలిత, హెచ్ఎం ప్రవీణ్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

వేములఘాట్ గ్రామస్థులు



తొగుట, జనవరి 2, మనం న్యూస్ః మండలంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్‌లో మంగళవారం రిలేదీక్షలు మంగళవారం 577వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారి గ్రామాన్ని మల్లన్నసాగర్ ముంపులో వదులుకునే ప్రసక్తే లేదని వేములఘాట్ గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వారికి న్యాయం జరిగే వరకు వారి పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలో నాగయ్య, నర్సింహారెడ్డి, లింగారెడ్డి, పాపయ్య, బిక్షపతి, సత్తయ్యలు పాల్గొన్నారు.

పీఆర్‌టియు టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



తొగుట, జనవరి 2, మనం న్యూస్ః తొగుట మండల వనరుల కేంద్రంలో మంగళవారం ఎంఇఓ యాదవరెడ్డి పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జనరల్ సెక్రటరీ రాంచంద్రారెడ్డి, నాయకులు ఎం. లక్ష్మారెడ్డి, వి. పద్మ, జైపాల్‌రెడ్డి, రమేష్, మల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కాకతీయ విద్యార్థుల శుభాకాంక్షలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

సిద్దిపేట, డిసెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః– జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి ఆద్వర్యంలో విద్యార్థులు కలెక్టరే ట్‌కు వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు సరికొత్త ఆలోచన లతో ముందుకు సాగాలని, అప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని కలెక్టర్ సూచించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు.

24 గంటల కరెంటు పట్ల రైతుల హర్షం

–సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు

జగదేవ్‌పూర్, జనవరి 2, మనం న్యూస్ః రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే తపనతో నూతన సంవత్సర కానుకగా రైతులకు 24 గంటల కరెంటును ప్రకటించడంతో మంగళవారం రోజున జగదేవ్‌పూర్ మండలంలోని గాంధీ చౌరస్తా వద్ద సీఎం చిత్రపటానికి రైతులు, టీఆర్ఎస్ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలకు పాల్పడడానికి కారణం కరెంటు అన్నారు. ఈ విధంగా 24 గంటల కరెంటు ప్రకటించినందుకు టీఆర్ఎస్ ప్రభుత్వానికి వారు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గుండా రంగారెడ్డి, సర్పంచ్ కర్ణాకర్, నవ్య సుమన్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావుపేటలో నేడు ఉచిత వైద్య శిబిరం

సిద్దిపేట రూరల్, జనవరి 2, మనం న్యూస్ః

నేడు మండల పరిధిలోని నారాయణరావు పేటలో గ్రామ పంచాయతి, మ్యాక్స్ క్యూర్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల ప్రతినిధి రాజేష్ తెలిపారు. ఈ వైద్య శిభిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ శిభిరంలో కార్డియాలజిస్టు చే ఉచితంగా బిపి, ఆర్‌బిఎస్, ఇసిజి, 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 91005 32524, 83747 87791 నెంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్

విద్యార్థి నాయకుడికి దక్కిన గౌరవం



ఎర్రోళ్ల శ్రీనివాస్

సిద్దిపేట, డిసెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః– రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా విద్యార్థి ఉధ్యమ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉధ్యమంలో ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థిగా ముందుండి పోరాటం చేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్‌ది చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామం. తొలి నుండి రాష్ట్ర భారీనీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అనుచరుడిగా పేరున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలంగాణ ఉధ్యమ సమయంలో విద్యార్థి నాయకుడిగా అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటిలో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్‌కు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో టీఆర్ఎస్ నుండి ఎంఎల్‌ఏగాపోటీ చేసే అవకాశం వస్తుందని భావించారు. ఎప్పటికప్పుడు అవకాశం వచ్చినట్టే వచ్చి చేజారినప్పటికి ఏ నాడు ఎర్రోళ్ళ శ్రీనివాస్ అసంతృప్తిని వ్యక్తం చేయలేదు. మొదటి నుండి మంచి వక్తగా పేరున్న ఎర్రోళ్ళశ్రీనివాస్‌ను ఎస్సీఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా నియామకం చేయటంతో ఆయనతో పనిచేసిన ఉధ్యమకారులు, సిద్దిపేట ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాద రహితుడు, అందరితోనే కలుపు గోలుగా ఉండే ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ నియమిం చటంతో సరైన గౌరవం లభించినట్టుగా ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

పేదలకు న్యాయం జరగాలి

– ఆరవ అదనపు న్యాయమూర్తి ప్రతిమ



కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి ప్రతిమ

సిద్దిపేట, డిసెంబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః– పేద ప్రజలకు సరైన న్యాయం జరిగినప్పుడే న్యాయస్థానాల పై ప్రజలకు నమ్మకం కల్గుతుందని,ఆ దిశగా న్యాయవాదులు నడుచుకోవాలని జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారంనాడు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి కోరికలను తీర్చుతూ, సంతోషంగా ఉంచేలా చూడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. క్షక్షిదారులకు సరైన న్యాయం జరగాలని, ఇందుకోసం న్యాయసేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ సరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాసాల వెంకట్‌లింగం, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, ఆత్మారాములు, జనార్ధన్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, తుంగ కనకయ్య, శ్రీశైలం, శివచరణ్, తుమ్మనపల్లి శ్రీను, గొడుగు రాజేష్, తాటికొండ రమేష్, రాజ్యలక్ష్మి, అరుణ, అనిత, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై పరశురాం గౌడ్‌కు ఘనంగా వీడ్కోలు



సన్మానం చేస్తున్న దృశ్యం

తూప్రాన్ ,జనవరి 2 , మనం న్యూస్ , తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి పదోన్నతి పొందిన ఎస్సై పరశురాం గౌడ్ కు డిఎస్పి రాంగోపాల్ రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా సత్కరించారు.ఈ సదర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎస్సైగా విధులు నిర్వహించి సిఐగా పదోన్నతి పొందిన పరశురాం గౌడ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి , సిఐలు ఎస్సైని పూలమాలలతో , శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భగా ఎస్సై మాట్లాడుతూ తనను సన్మానించిన డిఎస్పి , సిఐ , ఎస్సైలు , సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ లింగేశ్వర రావు , ఎస్సైలు , కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఆటోలు సీజ్



ఇసుకను తరలిస్తున్న ఆటోలు

మెదక్ , జనవరి 2 , మనం న్యూస్ , అనుమ తులు లేకు ండా అక్ర మంగా ఇసు కను తరలి స్తున్న మూడు ఆటోలను సీజ్ చేసినట్లు మెదక్ రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు.మంగళవారం ఉదయం బొల్లారం తాండాలోని పసుపులేరు వాగు ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఆటోలను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఆటోలు అదే గ్రామానికి మెగావత్ శ్రీను , మెగావత్ విఠల్ , బనావత్ రమేష్‌లను పట్టుకున్నట్లు వివరించారు.ఇకపై నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

అథ్లెటిక్స్ ట్రాక్ సూట్లు అందించిన ఎమ్మెల్యే

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)02 : సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో ట్రాక్ సూట్లను అందించారు. సుమారు 150 మందికి ట్రాక్ సూట్లను బహు కరించారు. ఈ నెల 4,5 తేదీల్లో మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఈ కార్యక్రమం చేపటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లో 35 నుంచి 90 సంవత్సరాల వయస్సుగల సభ్యులు ఉండటం చాలా సంతోషకరమని తెలిపారు. 4,5 తేదిల్లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ తమ సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అలా ఎంపికైన వారిని ఘనంగా సత్కరిస్తామని తెలిపారు. క్రీడలను ప్రోత్సాహించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఎమ్.డి. ఫయీమ్ ఇక్బల్, జనరల్ సెక్రెటరీ బి.సామ్యూల్, బి.శంకర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ పద్మిని, యస్. అబ్దుల్ అజీమ్, కోశాధికారి కరుణాకర్, రాములు, అడ్వైజర్ పిసిఎస్ రావు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఆచార్య తిరుపతిరావు కమిటి నివేదిక దారుణం

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)07 : పటాన్ చెరు పట్టణంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ ఇటీవల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య తిరుపతిరావు కమిటిని నియమించిందని తెలిపారు. అయితే ఈ కమిటి ఇచ్చిన నివేదిక ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసుపలికే విధంగా ఉందని అన్నారు. ఈ నివేదికలో ప్రతి ఏటా 10శాతం ఫీజులు పెంచు కోవచ్చని చెప్పడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ కమిటి నివేదిక అమలైతే, పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నివేదికను ప్రభుత్వం బుట్టదాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్టిఈ చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు సన్ని, అనీల్, భద్రప్ప, వీరన్న, నరేష్, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పీఆర్టీయు నాయకుల శుభాకాంక్షలు

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)03 : పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఆర్టీయు నాయకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నితంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రంగనాయకమ్మ, అమీన్పూర్ మండల జనరల్ సెక్రెటరీ పి.వనజ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయుసీ క్యాలెండర్ ఆవిష్కరణ

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)04 : ఐఎన్టియుసి నూతన సంవత్సరం 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సం జీవ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన సంవత్సర క్యాలె ండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరం అందరికీ మంచిని అందించాలని ఆకాక్షిం చారు. ఐఎన్టియుసి కార్మికులకు అండగా ఉంటుందని, ఈ నూత న సంవత్సరం నుంచి కార్మికుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు, కార్మికులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొలుకూరి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు భూపాల్రెడ్డి, కార్యదర్శి మోహన్, జి ల్లా విద్యుత్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, రియాజ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కిష్టాయపల్లిలో గర్బిణీలకు గుడ్లు పంపిణీ

జిన్నారం న్యూస్ (02 మనం న్యూస్)08 : జిన్నారం మండలంలోనికిష్టాయ పల్లిలో గర్బిణీలకు గుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ప్రభాకర్, ఎమ్పిపి రవీందర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు గర్బిణీలకు గుడ్లను పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ గర్బిణీలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేనే, ఆరోగ్యవంతమైన శిశువు జన్మిస్తుందని తెలిపారు. ప్రతి గర్బిణి నిత్యం ఓ గుడ్డును తప్పక తినాలని సూచించారు. గర్బిణీల్లో పౌష్టికాహార లోపం నిరోధించేందుకు ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, స్థానికులు పాల్గొన్నారు.

డీఎమ్ఎఫ్ గీతంలో కార్యశాల

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)01 : పటాన్ చెరు పరిధిలోని గీతం యూనివర్శిటీలో మార్చి 8వ తేది నుంచి 10వ తేది వరకు డిఎమ్ ఎఫ్ కార్యశాలను నిర్వహిస్తున్నట్లు వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ శివప్రసాద్ స్ప ష్టం చేశారు. మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజు లపాటూ జరిగే ఈ కార్యశాలలో తయారీలో తలెత్తే ఇబ్బందులు, రూపకల్పన, ఇతర విభాగాలపై వాటి ప్రభావం వంటి అంశాలపై ముఖ్యంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. అపరిపక్వ రూప కల్పనలు నిరోధి ం చేందుకు ఈ వర్క్షాప్ ఎం తో దోహద పడుతుందని అభిప్రాయ ప డ్డా రు. పరిశ్రమలు అనుసరిస్తున్న వాస్తవిక వి ధా నాలను తెలుసుకు నేందుకు ఇది ఎంతో ఉపయో గపడుతుందని అన్నారు. ఈ కార్య శాలలో పాల్గొనాలనుకునే విద్యార్థులు తమ పేర్లను ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు.

నేతాజి నగర్లో పైప్‌లైన్ లీకేజీ

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)05 : పారిశ్రామిక వాడలో ఐలాకు సంబంధిన రోడ్డు కొంత మంది అక్రమంగా తవ్వేశారు. దీంతో బండ్లగూడ తాగునీటి పైప్లైన్ దెబ్బతినింది. దీంతో నేతాజీ నగర్ ప్రాంతానికి తాగునీటి సరఫరా నిలిచిపో యింది. విషయం తెలుసుకున్న టిపియుఎస్ నాయకులు ధ్వంసమైన పైప్లైన్ను పరిశీలి ంచారు. ఈ సందర్బంగా టీపీయుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనం పల్లి కమల్ మాట్లాడుతూ ఐలాకు సంబంధించిన రోడ్డును కొంత మంది తమ స్వార్థం కోసం తవ్వేశారని, దీంతో పైప్లైన్ దెబ్బ తినిందని ఆరోపించారు. దీని కారణంగా నేతాజీ నగర్ వాసులకు 6 రోజులుగా తాగునీరు అందక అనేక అవ స్థలు పడుతు న్నారని ఆరోపి ంచారు. వెంటనే ఐలా అధికా రులు స్పం దించి, తాగునీటి పైప్లైన్ను మరమ్మత్తులు చేయాలని, అక్రమంగా రోడ్డును తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బొల్లారం గ్రామ టీపీయుఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా కళావతి

పటాన్ చెరున్యూస్ (02 మనం న్యూస్)06 :

పటాన్ చెరు పరిధిలోని బొల్లారం గ్రామ టిపియుఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా కళావతి నియమితులయ్యారు. టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనంపల్లి కమల్ కళావతిని గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ నియామక పత్రాన్ని కళావతికి అందించి, అభినందించారు. ఈ సందర్బంగా టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనంపల్లి కమల్ మాట్లాడుతూ మహిళా సమస్యలు, మహిళా కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రమీళ గౌడ్, జిన్నారం మండల అధ్యక్షులు నగేష్, సోమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప 18వ మహా పడిపూజ







సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అయ్యప్ప మందిరం దగ్గరలోని అప్పా వాటర్ ప్లాంట్‌లో మంగళవారం అయ్యప్ప 18వ మహా పడిపూజ నిర్వహించారు. పూరోహితులు గంగాధర్ శర్మ, శ్రీశైలం గురుస్వామి, ప్రకాష్ గురుస్వామి, సతీష్ గురుస్వామిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజలో అయ్యప్ప స్వామికి కుంభాభిషేకాలు నిర్వహించి భక్తి పరవశ్యం లో తెలిపోయారు. ఈ పూజా కార్యక్రమం గంగాధర్ నివాసంలో జరిపారు. ఈ పూజలకు అయ్యప్పలు, ప్రక్క గ్రామానుండి కూడా తరలి రావడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు రాము, ప్రకాష్, పవన్, ఉదయ్, కిష్టరెడ్డి, మురళి తదితర గురుస్వాములు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

-టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్



మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, జనవరి 2, మనం న్యూస్: గత ప్రభుత్వాల హయాంలో రైతు లకు విద్యుత్ కోతల వలనే పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసు కున్నారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించే ప్ర యత్నం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నేతలు కనుమరుగయ్యే పరిస్థితి ఉండ డంతో టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. రైతు సంక్షేమమే ద్యేయం గా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్, పెట్టుబడి కోసం ఎకరానికి రూ. 8 వేలతోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేం దుకు ఇ-పాస్ విధానంతో ఎరువులు, పండించిన పంటల కోసం గోదా ములను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు గల్లంతవ్వడం ఖాయమని మాదాసు శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం వల్ల రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తూ తెలంగాణ ప్రభుత్వం కోసం మద్ధతు పలుకుతున్నారని, రైతు సంక్షేమం కోసం పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వైపే తెలంగాణ ప్రజలు మొగ్గుచూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు హైమద్, లింగం, నిజాం పాల్గొన్నారు.

నూతన సంవత్సర ''రెవెన్యూ డైరీ'' ని ఆవిష్కరించిన కలెక్టర్



''రెవెన్యూ డైరీ'' లను ప్రారంభిస్తున్న కలెక్టర్ మాణిక్‌రాజ్‌కణ్ణన్



''రెవెన్యూడైరీ''లను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ వాసం వెకంటేశ్వర్లు

సంగారెడ్డి, జనవరి 2, మనం న్యూస్ బ్యూరో: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ ఆసోషియేషన్ సంగారెడ్డి జిల్లా ''రెవెన్యూ డైరీ'' ని నేడు అనగా ఈ నెల మంగళవారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ ఉద్యోగులు రాత్రి పగలు తేడ లేకుండా భూ ప్రక్షాళన కార్యక్రమం విజయవంతముగా పూర్తి చేయడం జరిగినది అన్నారు. రెవెన్యూ అకాడమి ని ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమము లో తెలంగాణ రెవెన్యు ఎంప్లయ్ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా కార్యదర్శి బొమ్మ రాములు, కోశాధికారి గోపాల్, సహా అధ్యక్షులు షఫీ, కార్య నిర్వాహక కార్యదర్శులు బి. విజయ్ కుమార్, కె. వినయ్ కుమార్, మిట్టపల్లి వరప్రసాద్, నాయకులు శ్రీనివాస్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లయ్ సర్వీసెన్ అసోసియేషన్ సంగారెడ్డి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరేశం, బాలరాజు, జహీరాబాద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దశరథ్ సింగ్, విజయ్ కుమర్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గుండెరావు, సయ్యద్ ఉమర్ పాషా, నాయకులు, బి. కిషోర్, నాగరాజు రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో దొంగతనాలు , బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

కొల్చారం , జనవరి 2 , మనం న్యూస్ : గ్రామంలో దొంగతనాలు , బాల్య వివాహాలు , సైబర్ నేరాలపై ఎస్సై పెంటయ్య అవగాహన సదస్సు నిర్వహించారు.మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మంగళవారం గ్రామాలలో జరుగుతున్న దొంగతనాలు , భాల్యవివాహాలపై సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్యఅథితిగా ఎస్సై పెంటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరుగకుండా గ్రామ కమిటీల ధ్వారా గట్టి నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానంగా సంచరిస్తున్నట్లు కనిపిస్తే తక్షణమే పోలిసులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామంలో 18 సంవత్సరాలు నిండకుండా అమ్మయికి , 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం జరుపుతున్నట్లైతే వెంటనే సంబందిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.పెళ్ళిడు రాకముందు పెళ్ళి చేస్తే వారి జీవితాలు నాశనమవుతాయి దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు పెళ్ళిడు తరువాతనే వివాహం చేయాలని అన్నారు.అంతే కాకుండా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విపిఓ మహేందర్ , అశ్వాక్ , లక్ష్మ గౌడ్ , నర్సింలు గౌడ్ తదితరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

టేక్మాల్ , జనవరి 2, మనం న్యూస్ , మండల కేంద్రమైన టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విధ్యార్థుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రదానోపాధ్యాయులు మిజ్బావోద్దిన్ 2018 సంవత్సరానికి సంబందించిన కేకును కట్ చేసి విద్యార్థులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను ఉపాద్యాయులు, ఢిధ్యార్థులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

ప్రజారోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షునిగా రమేశ్

హుస్నాబాద్, జనవరి 2, మనం న్యూస్: తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అద్యక్షునిగా అక్కన్నపేట మండలంలోని గద్దల రమేశ్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షుడు తిప్పారపు సంపతి మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు.



గద్దల రమేశ్ (ఫైల్‌ఫోటో)

చిలిప్‌చేడ్ మండలంలోని అంగన్‌వాడీల సమావేశం



చిలిప్‌చెడ్ , జనవరి 2 , మనం న్యూస్ , మండల ఫరిధిలోని అన్ని గ్రామాల అంగన్‌వాడి టీచర్‌లతో మంగళవారం నాడు ఐసిడియస్ సూపర్‌వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్టాడుతూ పిల్లలు సక్రమంగా వస్తున్నారా రాని పిల్లలను అంగంవాడి కేంధ్రానికి తీసుకోరావాలని సుచించారు.గర్బిణి స్రీలకు బాలింతలకు పౌష్ఠికాహరం సక్రమంగా అందించాలని ఆమె తెలిపారు.అన్ని గ్రామాల రికార్డులను పరిశీలించారు.అంగంవాడిలు పత్యేక శ్రద్ద తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భూంపల్లి ఎస్సైకి టీఆర్ఎస్వి నాయకుల సన్మానం

• సీఐగా ప్రమోషన్ పొందడం పట్ల హర్షం



ఎస్సైకి శాలువా కప్పి స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్: భూంపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సిఐగా ప్రమోషన్ రావడంతో టీఆర్ఎస్వి ఆధ్వర్యంలో భూంపల్లి ఎస్సై శ్రీనివాస్‌ను మంగళవారం శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ పాపాని సురేష్‌గౌడ్ మాట్లాడుతూ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు సిఐగా ప్రమోషన్ రావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎల్ఆర్ సేన అధ్యక్షులు మాధవనేని భానుప్రసాద్, టీఆర్ఎస్వి నాయకులు మూర్తి కర్ణాకర్‌రెడ్డి, రాగుల వెంకటేశం గౌడ్, మున్నా, అక్బర్‌పేట స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్-కల్హేర్ బస్సును తిరిగి పునరుద్ధరించాలి

• కల్హేర్ ఎంపీపీ జమునబాయి డిమాండ్



కల్హేర్ ఎంపీపీ జమునబాయి

కల్హేర్, జనవరి 2, మనం న్యూస్: నాయణఖేడ్ ఆర్టీసి డిపో నుంచి వాయ కల్హేర్, నాగధర్, సిర్గాపూర్, బిబిపేట్, మార్డి ల మీదుగా హైదరాబాద్ వరకు నడిపే ఎక్స్‌ప్రెస్ బస్సును పునరుద్ధించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల కాలంగా ఈ బస్సును కనీస రాబడి రావడం లేదని కారణంతో బస్సును నిలిపివేశారు. ఈ బస్సు వచ్చే సమయానికంటే ముందు ప్రవేట్ వాహనములు వెళ్లాడం వలన ప్రయాణికులు వాటిపై మొగ్గుచూపుతున్నారు. ప్రవేటు వాహనాములపై చర్చలు చెపట్టి హైదరాబాద్ బస్సును తిరిగి పునరుద్ధరించాలని స్థానిక ఎంపిపి జమునబాయి ''మనం'' ప్రతినిధిని సంప్రదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసి డిఎం కు, ఎమ్మెల్యే కు, పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి బస్సును తిరిగి పునరుద్ధరించాగలరని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. హైదరాబాద్ బస్సును తిరిగి వెంటనే పునరుద్ధరించగలరని ప్రయాణికులు, ప్రజలు, గ్రామస్థులు ఆరీసీ డీఎం ను కోరారు.

ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి



ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్: సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలుకై ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. శాంతియుతంగా నిర్వహించే ఆయుత ధర్మదీక్ష కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రవి, కిషన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటితో కంపు... కంపు...

• చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలు

• దుర్వాసనతో స్థానికుల అవస్థలు



శుభ్రం చేయని మురుగు కాలువలు

చిన్నకోడూరు, జనవరి 2, మనం న్యూస్: మురికి కాలువలు సరిగా శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచి మండల కేంద్రమైన చిన్నకోడూరు కంపుకొడుతుంది. గ్రామ పంచాయతికి అతి సమీపంలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఎక్కడ చూసినా మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి ఎక్కడికక్కడ మురుగునీరు ఆగిపోయింది. దీంతో స్థానికులకు దుర్వాసన వెదజలుతుంది. రోడ్లపై ఉన్న చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తీసుకువెళ్లకపోవడంతో అదికాస్తా మురుగుకాలువల్లోకి చేరి మురికినీరు ముందుకు వెళ్ళని పరిస్థితి నెలకొంది. మురుగు కాలువలు సక్రమంగా తీయకపోవడంతో నిలిచిపోయిన మురుగునీరుతో దోమలు రాత్రి, పగలు నిద్రలేకుండా చేస్తున్నాయి. దోమలు కుట్టడంతో తరుచూ అనారోగ్యాలపాలవుతున్నామని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేసిన చేతిపంపును ప్రస్తుతం వినియోగించకపోవడంతో దాని చుట్టూ కట్టిన గద్దె డ్రైనేజీలోకి కుంగిపోయి మురుగునీరు వెళ్ళకుండా అడ్డుపడుతుంది. ప్రస్తుతం ఎవరికీ వినియోగంలో లేని చేతిపంపును అక్కడి నుండి తొలగించి మురుగునీరు వెళ్ళడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుందని కాలనీ వాసులు చెప్పున్నారు. ఉదయం నీటిని ఎక్కువగా వినియోగించే సమయం కావడంతో ముందుకు కదలని మురుగునీరు తమ ఇండ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల కోసం తీసిన కాలువలను సైతం సరిగా పూడ్చలేదని దీంతో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా గ్రామ పంచాయతి అధికారులు స్పందించి తమ కష్టాలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



.నిరుపయోగంగా ఉన్న చేతిపంపు

మురికి కాలువలు శుభ్రం చేయించండి

-ఎల్కంటి చంద్రారెడ్డి (కాలనీవాసి)

చిన్నగా ఉన్న మురుగుకాలువల్లో చెత్తాచెదారం, ముళ్లకంపలతో నిండిపోవడంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. కాలనీ ఇళ్లలోని నీరు మురుగుకాలువల్లో నిండి మా ఇంట్లోకి వస్తున్నాయి. దీంతో ప్రతి రోజు దుర్గంధంలోనే కాలం వెల్లదీస్తున్నాము. ఎంత ప్రయత్నం చేసినా మురుగునీరు బయటికి వెళ్లటం లేదు. పంచాయతి సిబ్బంది దష్టికి పలువార్లు తీసుకువెళ్లినా మా సమస్యను పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకొని మురికి కాలువలను శుభ్రం చేయించి తమ సమస్యకు పరిష్కారం చూపాలి.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు

• పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు



ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామి



ఆలయంలో కొలువైన సరస్వతీ దేవి

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్: మండల పరిధిలోని మోతె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని హనుమాన్ యజ్ఞం, పూర్ణాహుతి, మహాచండీ యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో దేవాలయం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి పౌర్ణమిని పురస్కరించుకొని సుమారు 5 సంవత్సరాల నుండి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి, సరస్వతి మాత, నాగదేవత దేవాలయాల్లో నిత్య పూజలు చేస్తూ భజనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చు కొనుటకు భక్తులు తండోప తండాలుగా మోతె గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. మొక్కిన మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులు కట్టి ప్రత్యేక పూజల్లో పాలొంటూ యజ్ఞ, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుం డడంతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారన్నారు. వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగే ప్రతి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వారు కోరిన కోరికలు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాపర్తి కృష్ణమూర్తి, నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, విభీ షణ్‌రెడ్డి,త జంగపల్లి సర్పంచ్ లక్ష్మీప్రతాప్‌రెడ్డి, మిరు దొడ్డి గ్రామస్థులు సత్తు లింగమూర్తితోపాటు ఆయా గ్రామాల యువకులు, ప్రజలు, దంపతులు యజ్ఞహోమం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి2, మనం న్యూస్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన చెక్కును మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కంగ్టి మండలం నాగూర్(బి) గ్రామానికి చెందిన మెట్రి మంచుబాయి కూతురికి మంజూరైన రూ.75116ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ దిలీప్‌కుమార్, గౌస్‌చిస్తీ, తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో గంధం సమర్పించిన ఎమ్మెల్యే



కల్యాణలక్ష్మీ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఖేడ్ మండల పరిధిలోని జుజాల్‌పూర్ గ్రామంలో గల గట్టు మొగులాలి దర్గాలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయనతో పాటు ఆత్మకమిటీ చైర్మన్ దిలీప్‌కుమార్, గౌస్‌చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

తిరిగిరానిది బాల్యము

• అదనపు పోలీస్ కమిషనర్ బాబురావు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏసీపీ



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఏసిపి బాబురావు

కొండపాక, జనవరి 2, మనం న్యూస్: బాల్యము తిరిగిరాదు అని, బాల్యాన్ని సద్వినియోగం చేసుకొని సన్మార్గాన్ని ఎంచుకోవాలని అదనపు పోలీస్ కమీషనర్ బాబురావు అన్నారు. మండల కేంద్రమైన కొండపాకలోని వేద పాఠశాలలో సోమవారం నాడు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆట, పాటలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు జీవిత, ఎదుగుదలకు దిశా నిర్దేశాన్ని శాసించేది బాల్యమే అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో బాల్యమే జీవితానికి మలుపు అవుతుందన్నారు. బాల్యంలో చేసిన పనులే జీవితంలో తన వ్యక్తిత్వానికి , జీవిత గమనానికి పునాదులని గుర్తుచేశారు. బాల్యాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ఆటా, పాటలతోపాటు విద్యాభ్యాసంపై మక్కువ పెంచుకొని జీవితాన్ని బంగారు బాటలుగా వేసుకోవాలని సూచించారు. వేద పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ఇలాంటి పాఠశాల పరిసర ప్రాంతాలలో నెలకొల్పడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు పాఠశాల యాజమాన్యం పాల్గొంది.

అస్వస్థతకు గురైన ఖేడ్ ఎమ్మెల్యే



ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యేకు చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యులు



రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి2, మనం న్యూస్:

ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మంగళవారం అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్సలు నిర్వహించుకున్నారు. నిరంతరం ప్రజలతో ఉంటూ, ప్రజలతో మమేకమవుతూ ఖేడ్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యేకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రహ్లాద్, వైద్యులు బీపీ, షుగర్ పరిశీలించి పని ఒత్తిడి వల్ల టెంపరేచర్ పెరి గినందున విశ్రాంతి తీసుకోవాలని ఎమ్మెల్యేకు సలహాలు ఇచ్చారు. చికిత్స అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖేడ్‌లో వంద పడకల ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుంచి రోగుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ప్రజలు, మహిళలను అవసరం ఉన్న లేకున్న ఆపరేషన్ల పేరుతో దోచుకుంటున్నారన్నారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో మహిళ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి నిరంతరం ప్రజాసేవకు పాటుపడుతున్నారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులు సిబ్బందికి ఎటువంటి లంచాలు ఇవ్వనవసరం లేదని ప్రభుత్వం ఉచితంగానే ఆపరేషన్లు సైతం నిర్వహిస్తుందన్నారు. ప్రజారోగ్యం కోసం నిర్మించిన ఆసుపత్రిని రక్షించుకోవల్సిన బాధ్యత ప్రజలందరిపై ముఖ్యంగా మీడియాపై ఉందన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తూ రోగులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జి సర్పంచు నజీబ్, బాసిత్, ముజమిల్, యూసుఫ్, రవీం దర్ నాయక్, గౌస్‌చిస్తీ, వైద్యులు రాజేశ్వర్, శ్రీనివాస్, సిబ్బంది ఇలియాజ్, భాస్కర్, పాల్గొన్నారు.

పేరుకే వంద పడకల ఆసుపత్రి - ఫలితం శూన్యం

• టీమాస్ ఫోరం



ఏరియా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న టీమాస్ ఫోరం సభ్యులు

నారాయణఖేడ్, జనవరి2, మనం న్యూస్:

రూ.6కోట్ల ఖర్చుతో ఖేడ్‌లో నిర్మించిన వంద పడకల ఏరియా ఆసుపత్రి పేరుగొప్ప, ఊరుదిబ్బ అన్న చందంగా మారిందని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు అతిమ్యాల మానిక్యం అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి పర్యటించి వైద్యులు అందిస్తున్న వైద్యసేవలు, రోగులు పడుతున్న ఇబ్బందులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మానిక్యం మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి పేరుకే మాత్రమే పరిమితమై 30 పడకల చికిత్సలు మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. నాణ్యత లోపంతో నిర్మించడంతో కొద్ది కాలానికే బీటలు వారయన్నారు. లక్ష్యం కోసం నిర్మించిన ఆసుపత్రి నిరుపయోగంగా మారిందన్నారు. సిద్దిపేట మొదటి కన్ను, నారాయణఖేడ్ రెండవ కన్నుగా ప్రకటించి రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావు సహకారంతో నిర్మితమైన ఆసుపత్రి పూర్తిస్థాయి డాక్టర్లు, సిబ్బంది లేక వెలవెలబోతుందన్నారు. ప్రతి చిన్న సమస్యకు ఉస్మానియా, సంగారెడ్డి ఆసుపత్రు లకు తరలిస్తున్నారన్నారు. అతి ముఖ్యమైన ఫిజిషియన్, ఆర్థోపెడిక్ డాక్టర్లు లేక ఆపరేషన్ థియే టర్ వారానికి రెండు రోజులు మాత్రమే కొనసాగిస్తున్నారన్నారు. డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, థైరాయిడ్, సిటి స్కానింగ్ వంటి రోగాలకు పరీక్షలు లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారన్నారు. రోగుల కు ప్రభుత్వం అందజేస్తున్న భోజనం నాణ్యతంగా లేకపోవడంతో రోగులు భోజనాలను ఇంటి నుంచి తెప్పించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన కోసం నిర్మించిన ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బంది పరీక్షలకు సంబంధించిన పరికరాలు వెంటనే సమకూర్చాలని లేనియెడల టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, నర్సింలు, లక్ష్మన్, అరుణ్, కాన్షీరాం, మోశప్ప, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్:

గొర్రెల అభివృద్ధి పథకంలో వచ్చిన గొర్రెలకు చికిత్స చేపట్టడం జరుగుతుందని పశువైద్యాధికారి దీప్తి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో గొర్రెలకు చికిత్స నిర్వహించి నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బర్రెలకు, ఆవులకు జాతీయగాలి కుంటు వ్యాధి టీకాలను డిసెంబర్ 29 నుండి జనవరి 13 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని రైతులు బర్రెల కాపర్లు, గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



.రైతులకు నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి

మనం క్యాలెండర్ ఆవిష్కరించిన జెడ్పీవైస్ ఛైర్మన్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పివైస్ ఛైర్మన్

నంగునూరు, జనవరి 2, మనం న్యూస్: మండల పరిధిలోని పాలమాకులలో మంగళవారంనాడు జెడ్పివైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్లంకి రవిందర్‌రెడ్డితో కలిసి మనం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ మనం దినపత్రిక ముందుకు వెళ్ళడం సంతోషంగా ఉందన్నారు.

ఎస్‌హెచ్‌ఎం నిర్వహణకు కేంద్రమే బాధ్యతవహించాలి



.ఆశావర్కర్ల సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్: ఎస్‌హెచ్‌ఎం పూర్తి నిర్వహణ కేంద్రమే చూడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశావర్కర్ల తరుపున సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా॥ అరుణ్‌కుమార్‌కు ఆశా వర్కర్ల సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గొడ్డుబర్ల భాస్కర్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు, పెన్షన్, ఈఎస్ఐసౌకర్యాలు కల్పించాలన్నారు. 2018-19 సంవత్సరంలో ఎస్‌హెచ్‌ఎంకు సరిపడా బడ్జెట్ కేటాయించాలన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఏఎన్ఎం నియామకాల్లో ఆశాలకు ప్రాధాన్యత ఇచ్చి సంబంధిత ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రమణ, స్వప్న, ప్రశాంతి, సుజాత, అరుణ, లక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న డా. బాబు

మిరుదొడ్డి, జనవరి 2, మనం న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని డా॥ బాబు సూచించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశావర్కర్లకు జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ, నియంత్రణ కార్యక్రమాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించుకొని మెరుగైన చికిత్స పొందాలన్నారు. నోటి క్యాన్సర్‌పై, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై, సర్వికల్, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్, మధుమేహం, వ్యాయామం వలన కలిగే ఉపయోగాలు, గుండెపోటు, అధిక రక్తపోటు, పక్షవాతంలపై ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు.

నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగంలోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్ఎస్ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్ఎస్ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఐఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీఐపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాబ్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2; 5) 2; 6) 1; 7) 2; 8) 1; 9) 4; 10) 4; 11) 1; 12) 3; 13) 2; 14) 3; 15) 3; 16) 4; 17) 1; 18) 2; 19) 3; 20) 1; 21) 4; 22) 1; 23) 2; 24) 3; 25) 1; 26) 3; 27) 3; 28) 1; 29) 2; 30) 4; 31) 2; 32) 2; 33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సినటైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ; 2) 2; 3) 2; 4) 1; 5) 4; 6) 1; 7) 3; 8) 1; 9) 1; 10) 4; 11) 1; 12) 2; 13) 1; 14) 1; 15) 3; 16) 4; 17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia

10. Liliane Bettencourt, the world's



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ అవేర్‌నెస్

wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice
Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice
The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

కాంపిటీటివ్ ఎగ్జామ్స్
ఇంగ్లిష్

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.
1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.
S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds
I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

అభివృద్ధి పథంలో వెల్దుర్తి



డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

వెల్దుర్తి , జనవరి 2 , మనం న్యూస్ ః ఇప్పుడిప్పుడే వెల్దుర్తి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.శరవేగంగా డబుల్ బెడ్ రూంల నిర్మాణాలు జరుగుతున్నాయి.వెల్దుర్తి నలుమూలల సిసి రోడ్లు నిర్మించడంతో రాక పోకలు పెరిగి వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుంది.పట్టణంలో రోడ్ల విస్థరణలో ఇళ్ళు , దుకాణాలు కోల్పోతున్న భాదితుల కోసం 65 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేశారు.ఆరు నెలలలో నిర్మాణాలు పూర్తి అవుతాయని అధికారులు చెబుతున్నారు.

పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గజ్వేల్, జనవరి 2, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని గజ్వేల్ నగర పంచాయతి చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. గజ్వేల్ మండల విద్యాధికారి కార్యాలయంలో పిఆర్‌టియు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగ సంఘాల కృషితో సకల జనుల సమ్మె చేయడంతో అన్ని వర్గాల వారు ఉద్యమంలో పాల్గొని చైతన్యవంతులను చేసిన పాత్ర ఉపాధ్యాయులకే దక్కిందని, రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉపాధ్యాయులకు జీతభత్యాలు, హెల్త్‌కార్డుల సౌకర్యాలు కల్పించిన ఘనత టీఆర్ఎస్ పార్టీదే అని గాడిపల్లి భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి సునీత, పిఆర్‌టియు సంఘం నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల

- **సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ..**



గార్లపల్లిలో ఆయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల చేసిన ఉపాధ్యాయులు

మునిపల్లి, జనవరి 2 (మనం న్యూస్)ః ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ఈ నెల 7న జరుగబోయే ఆయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల చేశారు. మంగళవారం మండలంలోని గార్లపల్లి యూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రకాష్, రేక్యా నాయక్, రేణుక, విష్ణువర్ధన్, సతీష్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నష్టంకలిగించే సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతినే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఏకతాటిపై నిలిచేందుకు ఆయుత ధర్మదీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 7న అన్ని ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

జాతీయ వైద్య కమిషన్

బిల్లును వ్యతిరేకిస్తు ప్రైవేటు ఆసుపత్రుల బంద్



కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న డాక్టర్లు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్లు

మెదక్ , జనవరి 2, మనం న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు ను వ్యతిరేకిస్తు మెదక్‌లోని ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. మంగళవారం మెదక్ పట్టణంలోని సుమారు 20 ప్రైవేటు అసుపత్రుల డాక్టర్లు తమ అసుపత్రులను ముసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ ఇండియాన్ మెడికల్ ఆసోసియేషన్ కోశాధికారి డా. నవీన్ కుమార్ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేస్తు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఎర్పాటు కు పార్లమేంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాడాన్ని నిరసిస్తు ఇండియాన్ మెడికల్ ఆసోసి యేషన్ ఆదేశాల మెరకు స్వచ్ఛందంగా డాక్టర్లు నల్ల బ్యాడిలు దరించి బంద్ నిర్వహిస్తున్నామని పేర్కోన్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో 25 మంది సభ్యులు ఉంటారని వారు డాక్టర్ వృత్తి పూర్తి చేసిన వారై ఉండి సమస్య లపై చర్చిస్తారు. కాని ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టే నేషనల్ మెడికల్ కౌన్సిల్ లో కేవలం ఐదుగురు డాక్టర్లు మిగతా ఇరవై మంది సభ్యులు డాక్టర్ వృత్తికి సంబందం లేకుండా ఇతరులు నియామకం ఉంటుందన్నారు. దీంతో సమస్యల పై వారికి అవగహన ఉండదని వివరించారు. దీంతో డబ్బులు ఖర్చు చేసి డాక్టర్ వృత్తికి ఎంపికై తెలిసి తెలియని వైద్యంతో డబ్బే సంపాదన ద్యేయంగా పని చేస్తు డాక్టర్ వృత్తిని అబాసుపాలు చేస్తారని అవేదన వ్యక్తం చేశారు. అనేక మంది కష్టపడి చదివిన డాక్టర్లు నష్టపోతారని అన్నారు. ఎం. సి .ఐ బిల్లులో ఎవైనా లోపాలు వుంటే సరిచేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కొనసాగించాలని అన్నారు . అనంతరం జిలా కలేక్టర్ కార్యలయంలో కలేక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ విజయ్ కుమార్ ,డాక్టర్ రమణ చారి , పి.చంద్రశేఖర్ , ప్రసాద్ , చంద్రమౌలి , రాజేష్ , భాను ప్రసాద్ , రాంబాబు , శివదయాల్ , తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలి

- **సర్పంచ్‌ల ఐక్యవేదిక అధ్యక్షులు ఆందోల్ క్రిష్ణ**



ఎస్పీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులు

మెదక్ , జనవరి 2 , మనం న్యూస్ ః విద్యుత్ సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలంటు సర్పంచ్‌ల ఫోరం ఐక్య వేదిక అధ్యక్షులు ఆందోల్ క్రిష్ణ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా ఎస్పి కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆందోల్ క్రిష్ణ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 400 కెవి , 765 కెవి విద్యుత్ టవర్ల నిర్మాణం పాపన్నపేట , కొడిపల్లి , కౌల్చారం , చిలిప్‌చెడ్ , రామాయంపేట , చిన్నశంకరంపేట , శివ్వంపేట , తూప్రాన్ తదితర మండలాలలో నిర్మాణం జరిగిందన్నారు.ఈ టవర్ల నిర్మాణం కోసం విద్యుత్ సంస్థలు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉండగా నష్ట పరిహారం చెల్లించకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.నష్ట పరిహారం అందిస్తామని చెప్పిన విద్యుత్ సంస్థల యజమానులు వారి యొక్క కార్యాలయాలు ఎత్తివేసి పోన్లు సైతం స్విచ్‌ఆఫ్ చేసుకుని రైతులకు ఎగనామం పెట్టారని అన్నారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ఈ విద్యుత్ సమస్యలై చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రైతులకు అందాల్సిన నష్ట పరిహారాన్ని ఇప్పించాలని కోరారు.లేని పక్షంలో రైతుల పోలాలలో ఏర్పాటు చేసిన స్థంబాలను కూల్చివేస్తామని హెచ్చరించారు.ఆయన వెంట సత్తయ్య, మల్లయ్య , రాములు , భిక్షపతి , నారాయణ , అంజయ్య , పోచమ్మ , సాయిలు , శంకరయ్యతో పాటు తదితరులున్నారు.

ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించాలి



ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

చిన్నకోడూరు, జనవరి 2, మనం న్యూస్ః ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజలకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించాలని వెద్యసిబ్బందిని డా॥ సమీనా అంజుం సూచించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశావర్కర్లకు జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ, నియంత్రణ కార్యక్రమాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజ లు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యపరంగా ఏదైనా సమస్య ఏర్ప డితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించుకొని మెరుగైన చికిత్స పొందాలన్నారు. గుండెపోటు, అధిక రక్తపోటు, పక్షవాతంలపై ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిహె చ్ఓ సూర్యప్రకాష్, ఫార్మాసిస్టు అనిత, వైద్య సిబ్బంది సత్యలింగం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సురగోని పుట్టిన రోజు వేడుకలు

చిన్నకోడూరు, జనవరి 2, మనం న్యూస్ః మండల పరిధి చంద్లాపూర్ గ్రామానికి చెందిన బిజేవైయం మండల అధ్యక్షుడు సురగోని శేఖర్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలను సిద్ధిపేటలో బిజేపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకలకు సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ బాసంగారి వెంకట్, దూది శ్రీకాంత్‌రెడ్డిలు హాజరై కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ అవినీతి జరిగినా బిజేపి కార్యకర్తలు అవినీతిని అడ్డుకునేందుకు ముందుంటారని, అందులో సురగోని శేఖర్ ప్రజలకు అన్యాయం జరిగితే న్యాయం చేసేంత వరకు పట్టువీడని విక్రమార్కుడిలా తనవంతు కృషి చేస్తున్నాడని అభినందించారు. ఈ వేడుకల్లో బిజేవైయం నాయకులు ఎల్లం గౌడ్, రమేష్, తడకమడ్ల శ్రీకాంత్, సాయి, నాగరాజు, ఆకారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ఎన్ఎంసీ బిల్లును ఉపసంహరించుకోవాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైద్యులు


ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్: ఎన్ఎంసి బిల్లు ప్రవేశపెట్టడం సరైన చర్య కాదని ఐఎంఏ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి భీమేష్‌లు అన్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ఈ రోజు పార్లమెంట్‌లో ప్రవేశపెడుతున్న నేషనల్ మెడికల్ కమీషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిద్దిపేట ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో వైద్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులే కాకుండా ప్రజలు కూడా దీనివల్ల నష్టపోతారని, ఎన్ఎంసి బిల్లు ప్రవేశాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు రాంచందర్‌రావు, చంద్రారెడ్డి, డి.ఎన్.స్వామి, రామ్మోహన్, రవికాంత్, తిరు మల్‌రెడ్డి, ఫణిందర్‌రెడ్డి, గణేష్, సతీష్, గాయత్రి, రమాదేవి, భాస్కర్‌రావు, శివ రామాచారి, వి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది


పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై కోటేశ్వర రావ్

మునిపల్లి, జనవరి 2 (మనం న్యూస్): మునిపల్లి మండల పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను మంగళవారం బుదేరా పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై కోటేశ్వర రావ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆ యన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ ఉపాధ్యక్షుడు శంకరయ్య, మండల శాఖ అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు రాజు, చంద్రయ్య, మహేందర్, సంగ మేశ్వర్, ఇఫాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


అంతారం కేక్‌ను కట్ చేస్తున్న ఉపాధ్యాయులు


మల్లిఖార్జున పల్లి ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


హైస్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మునిపల్లి, జనవరి 2 (మనం న్యూస్): గత మూడు రోజులుగా పాఠశాలలకు సెలవులు రావడంతో మంగళవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మల్లిఖార్జున పల్లి, అంతారం, చీలపల్లి తదితర గ్రామాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో మల్లిఖార్జున పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు రామక్రిష్టారెడ్డి, నాగేశ్వర రావ్, దేవదాస్, సుజావుద్దీన్, రాజేశ్వర్ రావ్, ఎస్ఎంసీ చైర్మెన్ లక్ష్మణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు చంద్రమౌళి, సృజనా కుమారి, అంతారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్, ఉపాధ్యాయులు సుజాత, సౌభాగ్య, విద్యా కమిటీ చైర్మెన్ రాములు, సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ శివప్రసాద్, చీలపల్లి ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, విద్యావాలెంటీర్లు మౌనిక, విద్యా కమిటీ చైర్మెన్ మహ్మద్ ఖలీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకునూరులో కొనసాగుతున్న ఎంపీటీసీ 1 ఉప ఎన్నికకు నామినేషన్


చేర్యాల, జనవరి 2, మనం న్యూస్: చేర్యాల మండలంలోని ఆకునూరు ఎంపిటిసి 1 ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసిన నేపద్యంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ తరుపున ఎంపిటిసి 1 అభ్యర్థిగా అవ్వల్ శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సిపిఐ పార్టీ తరుపున ఎంపిటిసి 1 అభ్యర్థిగా కంతుల రాజు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

బెజ్జంకి, జనవరి 2, మనం న్యూస్: మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో టీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఇరుముల సుగుణ తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జెడ్పిటిసి తన్నీరు శరత్‌రావు, ఎంపి ఒగ్గు దామోదర ఏఎంసి చైర్మెన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి లింగాల లక్ష్మన్, ఒంటెల సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ పర్స సంతోష్, పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సంగెం రూపేష్, రాజయ్య తదితరులు ఉన్నారు.

టీకాలతోనే గాలికుంటు నివారణ


పశువులకు టీకాలు ఇస్తున్న పశువైద్యాధికారి

సిద్దిపేట రూరల్, జనవరి 2, మనం న్యూస్: రైతులు పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశువైద్యక సిబ్బంది రాజేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్‌లో 207 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధివల్ల మరణాల శాతం తక్కువే కానీ, పశువులో ఉత్పాదక శక్తి తగ్గిపోయి రైతులకు ఆర్ధికనష్టం అనివార్యమవుతుందన్నారు. పాదాలకు చీలు గిట్టలు ఉండే పశువులు, గొర్రెలు, మేకలు, పందులు తదితర జంతువులకు సంక్రమించే వాటిలో గాలికుంటు వ్యాధి చాలా ముఖ్యమైందన్నారు. టీకాల ద్వారానే గాలికుంటు వ్యాధి నివారణ జరుగుతుందన్నారు. ప్రభుత్వం గాలికుంటు వ్యాధి టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక సిబ్బంది స్వామి, కుంటయ్య, రైతులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ మండల సమావేశం



హవేలిఘనపూర్ , జనవరి 2 , మనం న్యూస్: నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం మండల సమావేశం రాజిపేట గ్రామంలో పలు అంశాలపై తీర్మానాలు మండల శాఖ అధ్యక్షులు శంకర్ నాయీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్ నాయీ , జిల్లా అధ్యక్షులు అడివయ్య నాయీ , జిల్లా ఉపాధ్యక్షులు భిక్షపతి నాయీ సమావేశం ప్రారం భించారు.మంగళ వారం మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో నా యీ బ్రాహ్మణుల మండల సమావేశంలో స్థానిక సర్పంచ్ రేఖనాగేశ్వర రావుతో కలిసి పలు అంశాలపై తీర్మానాలు చేశారు.నాయీ బ్రాహ్మణుల కోసం గ్రామంలో 2 వందల గజాల స్థలం , కమ్యూనిటి హాల్ కోసం లక్ష 25 వేల నగదును మంజేరుకై విన్నపించారు.ఫెడరేషన్ విడుదల ఇ తర అంశాలపై సర్పంచ్‌కు వినతి ప్రతం అందచేశారు.సర్పంచ్ సాను కూలంగా ఉన్నట్లు వారు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో మం డలంలోని అన్ని గ్రామాల నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు పెంచాలి



డీపీఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న కంప్యూటర్ ఆపరేటర్‌లు

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః ఇ-పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్‌లు ఉద్యోగ నిర్వహణలో గ్రామ పంచాయతి వ్యవస్థలో ఆదర్శంగా నిలవాలని డిపిఓ సురేష్ బాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇ-పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్‌లు డిపిఓ సురేష్‌బాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వేతనాలు పెంచాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇ-పంచాయతి కంప్యూటర్ ఆపరరేటర్‌ల జిల్లా ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, వెంకట్‌రాజిరెడ్డి, మాట్లాడుతూ గ్రామ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్‌లుగా జిల్లాలోని గ్రామాలలో మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, గ్రామ పంచాయతి వ్యవస్థ బలోపేతానికి కంప్యూటర్ ఆపరేటర్‌లుగా తామెంతో కృషి చేస్తున్నామన్నారు. పనికి తగ్గ వేతనం లేదనే ఇబ్బంది ఆపరేటర్‌లకు ఉందని, ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతనిధులకు పేర్కొనడం జరిగిందన్నారు. వేతనాల పెంపుకు డిపిఓ హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలోఆపరేటర్‌లు సంతోష్, లగిశెట్టి శ్రవణ్,రచ్చబాలుపాల్గొ న్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ సభ



గ్రామ సభలో మాట్లాడుతున్న అధికారులు

రాయ౦పోల్, జనవరి 2, మనం న్యూస్ః గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఈఓ పిఆర్‌డి మచ్చేందర్ పేర్కొన్నా రు. మంగళ వారం రోజున రాయపోల్ మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గ్రామ సభలో అందరి సమక్షంలో ఆమోదం పొందిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదని, ప్రతి వ్యక్తి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని సూచించారు. మంచినీటి, ఆరోగ్య సమస్యల గురించి చర్చించారు. ఇంటి పన్ను తప్పకుండా సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టింగరబోయిన స్వామి, పంచాయతి కార్యదర్శి రూప, వార్డు మెంబర్ గణేష్, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

జీవిత బీమా క్యాలెండర్ ఆవిష్కరించిన పీఠాదిపతి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేగోడ్ , జనవరి 2, మనం న్యూస్ః రేగో డ్ మండల పరిధిలోని ఆర్ ఇట్ క్యాల గ్రామం లో సోమ వారం రాత్రి నిర్వహించి నసత్సంగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిచ్‌కుంద పిఠాదిపతి సోమలింగ శివచార్య మహారాజ్ ,ఎ ల్ఐసి క్లబ్ చైర్మన్ గున్న ప్రభాకర్ ఆధ్వర్యంలో జీవిత భీమా క్యాలేండర్ ను ఆవి ష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి భక్తి మార్గంలో నడుస్తు దైవ చింతన కలిగి ఉం డాలని అన్నారు.చెడు మార్గాన్ని పారద్రోలి మంచి మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



క్రీడాకరులతో ఎమ్మెల్యే

బెజ్జంకి, జనవరి 2, మనం న్యూస్ః యువజన క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నిలో పాల్గొనే క్రీడాకరులు స్నేహ భావంతో ఉండి సామరస్యంగా క్రీడలను నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే రసమ యి బాలకిషన్ సూచించారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణ లోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని మంగళవారంనాడు మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు మంచి స్నేహ భావంతో ఒకరినొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒగ్గు దామోదర్, జెడ్పిటిసి శరత్ రావు, ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, యువజన నాయకులు శ్రీనివాస్ గుప్త, ఎంపిటిసిలు కవిత శ్రీపతి, లక్ష్మణ్, సర్పంచ్‌లు రావుల నర్సయ్య తదితర మండల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎంను కేంద్రం నిర్లక్ష్యం చేయడం సరికాదు

- స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి
- సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్



వైద్యులకు సమ్మెనోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు

దుబ్బాక రూరల్, జనవరి 2, మనం న్యూస్ః గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు, పేద ప్రజలకు ఆరోగ్య సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎంను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. మంగళవారం ఆశావర్కర్ల తరుపున సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు ఆశావర్కర్ల సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గొడ్డుబర్ల భాస్కర్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు, పెన్షన్‌తోపాటు ఈఎస్ఐసౌకర్యాలు కల్పించాలన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 2018-19 సంవత్సరంలో ఎన్‌హెచ్‌ఎంకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని, ఎన్‌హెచ్‌ఎం పూర్తి నిర్వహణ బాధ్యత కేంద్రమే చూడాలన్నారు. ఏఎన్ఎం నియామకాల్లో ఆశాలకు ప్రాధాన్యత ఇచ్చి సంబంధిత ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సిబ్బందికి నాలుగు సంవత్సరాల యూనిఫామ్స్ అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్మికులు భారతి,లక్ష్మి,మంజుల, శారద, లత, శోభ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నా రు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యంఃవ్యాధులపై శిక్షణ

- ఎంపీడీఓ బస్వనప్ప



మాట్లాడుతున్న ఎంపీడీఓ



కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు



ఎయన్‌ఎంలకు గ్లూకోమీటర్ అందజేత

రేగోడ్ , జనవరి 2 , మనం న్యూస్ ః పరిశుభ్రతతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎంపిడిఓ బస్వనప్ప అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన రేగోడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధులపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తమ ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రాణాంతకమైన వ్యాధులు దూరమవుతాయని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యాధులు సోకినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకోవాలని అన్నారు.అనంతరం డాక్టర్ శ్వేత ప్రియ మాట్లాడుతూ క్యాన్సర్ , రక్తపోటు , గుండేపోటు , నోటి క్యాన్సర్ , ఉపిరితిత్తుల క్యాన్సర్ తదితర వంటి రోగాలపై రోగాలు సోకే విధానంపై సర్పంచ్‌లకు , ఎయన్‌ఎంలకు , ఆశావర్కర్లకు ,ఇందిరా క్రాంతి పథకం సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు.ఈ నెల 4 తేది నుండి గ్రామాలలో ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని అంతే కాకుండా ఈ పరీక్షలో వ్యాధులను గుర్తించి చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సునితా నారాయణ , రవిందర్ ,సంఘమేశ్వర్ , నాయకులు భూమ్ రెడ్డి , అంజయ్య , రాములు , సు. దాకర్ , అంజయ్య , సూపర్ వైజర్లు మాసమ్మ , ఈశ్వర్ గౌడ్ ,ఎయన్‌ఎంలు , ఆశావర్కర్లు ,ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

మల్లికార్జున స్వామి క్షేత్రంలో వైభవంగా ఆర్థ మహోత్సవం



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

కొండపాక, జనవరి 2, మనం న్యూస్ః కొండపాక మండలం మర్పడగ గ్రామంలో కళ్యాణి చాళుక్యుల కాలంలో వెలిసిన శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మంగళవారం నాడు ఆర్ద్ర మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, స్వస్తి వచనంతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నవగ్రహ, నక్షత్ర దిక్పాలక స్థాపన రుద్ర కలశ స్థాపన, సంతాన మల్లికార్జున స్వామికి మహాన్యాసపూర్వవ విశేష పంచామృత అభిషేకంతోపాటు విజయదుర్గామాతకు విశేష పూజలు , రుద్ర హవనం, నవగ్రహ నక్షత్ర హవనం, దేవీ నవావరణ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించా రు.

అచ్చం గొడుగు వలె



తొగుట, జనవరి 2, మనం న్యూస్ః అచ్చం గొడుగువలె కనిపిస్తున్న ఈ చింతచెట్టు ఎండకు, వానకు అటువైపుగా వెళ్ళేవారికి ఆదరిస్తూ నీడనిస్తుంది. తొగుట మండలం లక్ష్మాపూర్‌లో 'మనం' కెమెరాకు చిక్కిన చిత్రం.

పటాన్ చెరులో షార్ట్ ఫిల్మ్ షూటింగ్

నిన్నే ప్రేమించా టైటిల్‌తో షార్ట్ ఫిల్మ్

హిరోగా చిరంజీవి, హిరోయిన్‌గా ఇందు



పటాన్ చెరు న్యూస్ (02 మనం న్యూస్)09 : పటాన్ చెరు శివారులో ఓ ప్రేమకథ ఆధారంగా ఎమ్కే ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న షార్ట్ ఫిల్మ్ 'నిన్నే ప్రేమించాను షూటింగ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రం లో హీరోగా చిరంజీవి కార్తీక్, హీరోయిన్ గా ఇందు నటిస్తున్నారు. విలన్ గా మన్నె విజయ్ కుమార్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి కెమరా మెన్ గా వినయ్ కుమార్. స్టోరీ–డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం తిరు.పి అందిస్తున్నారు. షూటింగ్ మొదటి రోజు క్లైమాక్స్ కు సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. మరికొద్ది రోజులపాటూ పటాన్ చెరులోనే షూటింగ్ చేపడుతామని, త్వరలోనే ఈ షార్ట్ ఫిల్మ్ రిలీజ్ చేస్తామని చిత్రయూనిట్ తెలిపారు

టీపీఆర్‌టీయు ఉమ్మడి జిల్లా క్యాలెండర్ , డైరి ఆవిష్కరణ



మెదక్ , జనవరి 2 , మనం న్యూస్ : టిపిఆర్‌టియు మెదక్ , సంగారెడ్డి ,సిద్దిపేట ఉమ్మడి జిల్లా క్యాలేండర్ , డైరీ లను తెలంగాణ ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు ఎ.లచ్చిరెడ్డి , మెదక్ జిల్లా అధ్యక్షులు పట్నం సంజీవయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీరాములు , పన్నీరు క్రిష్ణా రెడ్డి , సంజీవ రెడ్డి , మురళి ధర్ , మోహన్ రెడ్డి , అంజిరెడ్డి , హైదర్ హుస్సేన్ , గోపాల్‌లు ఉన్నారు.

పేదలకు ఉచితంగా వైద్యసేవలందించిన వ్యక్తి ఇక లేరు

- డాక్టర్ వొడితెల విశ్వనాథరావు ఇక లేరు
- శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే
- విచార వధనంలో కెప్టెన్ లక్ష్మీకాంతారావు



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే సతీశ్

హుస్నాబాద్, జనవరి 2, మనం న్యూస్ః నిస్వార్థానికి మారుపేరుగా పేరు గాంచి పేదలకు ఉచితంగా వైద్యసేవలందించి 40ఏళ్లుగా ప్రజల మదిలో నిలిచిన డాక్టర్ వొడితెల విశ్వనాథరావు (72)కాన్సర్‌తో బాధ పడుతూ మంగళవారం రోజున అమెరికాలో మృతి చెందారు.కాగా ఈయన రాజ్యసభసభ్యుడు వొడితెల



విచారం వ్యక్తం చేస్తున్న కెప్టెన్

లక్ష్మీకాంతారావుకు స్వయాన సోదరుడు.వరంగల్లులో రవి నర్సింగ్ హోంలో ఎందరికో ఉచిత వైద్యం అందించారని,ఆయన మరణవార్తతో అక్కడి ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.మంచి పేరున్న వైద్యున్ని కోల్పోయామని ఆవేదన చెందారు. సోదరుని మృతితో కేప్టెన్ లక్ష్మీకాంతరావు కన్నీరు పెట్టారు. వరంగల్లులో ఆయన నివాసంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శ్రద్ధాంజలి ఘటించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కాగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో నుంచి నాయకులు ప్రజాప్రతినిధులు భారీగ తరలివెళ్లారు. ఆమెరికా నుంచి విశ్వనాథరావు మృతదేహం ఈ నెల 4న రాత్రి వరంగల్లుకు చేరుకుంటుందనీ 5న, అంత్యక్రియలు నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎన్నికల లబ్ధి కోసమే ఆచరణలో లేని హామీలు

- బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, జనవరి 2, మనం న్యూస్ః తెరాస ఎన్నికల ముందు గీత కార్మికులకు రూ.రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచుతూ హామీ ఇచ్చి 2014 నుంచి నేటి వరకు చ్చిన హామీ ఆచరణలో పెట్టకుండా అమలు చేయకుండా తాత్సారం చేస్తోందని బీసీ సంక్షేమసంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్,కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు.ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఆ పార్టీ ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకొచ్చింతర్వాత బుట్ట దాఖలు చేసిం



మాట్లాడుతున్న రవీందర్

దని ఆరోపించారు.ప్రమాదవశాత్తు తాటి ఈత చెట్లపై నుంచి పడి మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.ఐదు లక్షలు చెల్లించకుండా గత ప్రభుత్వం చెల్లించినట్లే రూ.రెండు లక్షలిస్తోందన్నారు.రాష్ట్రంలో విపరీతమైన బార్లు,వైన్స్ దుకాణాలకు అనుమతులివ్వడం,అనధికార బెల్టు దుకాణాల వల్ల కల్లుగీత కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకమౌతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గడిచిన కాలం నాటి నుంచి నేటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని రవీందర్ డియాండు చేశారు.

నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహిళా

- నేడు సిద్దిపేటలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రిభాయి పూలే జయంతి నేడు. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపా. ద్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిభాయి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మాజ్యోతిరావుపూలే భార్య. 1848 జనవరి 1న పూణెలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను స్వంతంగా ప్రారంభించి మహిళా విద్యకై అడుగులు వేసింది. శూద్రుల అస్పృశ్యత, అంటరానితనం, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం ప్రా ణాలను సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చే శారు. సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె పెద్ద ఎ త్తున ఉద్యమాలను నిర్వహించారు. అంతేకాకుండా స త్యశోధక్ సమాజ్‌ను ఆమె స్థాపించారు. అం టరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన వారిలో ఆమెది ముఖ్యమైన పాత్ర అని చెప్పుకోవచ్చు. చివరికి ప్లేగు వ్యాధితో బాధపడుతూ మార్చి 10 1897లో మర ణించారు.



సావిత్రిభాయి పూలే

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్‌వి శ్రీకాంత్

సిద్దిపేట టౌన్, జనవరి 2, మనం న్యూస్ః గత సంవత్సరాల ఉపకార వేతనాలు రూ. 17000 కోట్లు వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్‌వి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయంగా రావాల్సిన ఉపకార వేతనాలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణలో విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలు బకాయిలుగా ఎందుకు మిగిలాయో స్పష్టం చేయాలన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోరుతూ 4వ తేదిన కలెక్టరేట్ ధర్నాను నిర్వహి ంచబోతున్నామని, దానిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పి. కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి కె.ఎస్. అనిల్, వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి విజయ్, తిరుపతిలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుడికి నివాళులర్పించిన భీరం దంపతులు

చిన్నంబావి, జనవరి 2,మనం న్యూస్ః మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భార్గవ్‌రెడ్డి(25) ఆకాలంగా ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. మంగళవారం ఉదయం కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ భీరం హర్షవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ ఆసుపత్రిలో కన్నీటి విడ్కోలు తెలిపారు. ఆయన సతీమణి విజయమ్మ గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు గోవిందు శ్రీధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు ఈదన్నయాదవ్, శ్రీలత ప్రతాప్‌రెడ్డి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

అగ్నికి ఆహూతి అయిన

ఐదు పూరి గుడిసెలు

- సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలు
- మంటల్లో ఒకరికి తీవ్ర గాయాలు - ఆస్పత్రికి తరలింపు
- బాధితులకు పలువురు సహాయ సహకారాలు



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్



ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్న తహశీల్దార్



రోధిస్తున్న బాధితులు



ధ్వారకా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేస్తున్న ట్రస్ట్ చైర్మన్



దగ్ధం అయిన పూరి గుడిసేలు

హవేలిఘనపూర్ , జనవరి 2 , మనం న్యూస్ ,గాడ నిద్రలో ఉన్నటువంటి 5 నిరుపేద కుటుంబాల నివాస పూరి గుడిసేలు అగ్నికి ఆహూతి అయ్యాయి. దీంతో ఆ కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డ సంఘటన మండల పరిధిలోని రాజిపేట్ గ్రామంలో హరిజన వాడలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షాక్‌తో ఒక్క పూరి గుడిసేలో మంటలు చెలరేగి ప్రక్కన్నే ఉన్న గుడిసేలకు మంటలు అంటుకుని ఐదు గుడిసెలకు మంటలు అంటుకుని ఉవ్వేత్తున చెలరేగాయి.అందులో ఓ గుడిసేలో సిలిండర్ ఉండడంతో దానిని బయటకు తీయడానికి వెళ్ళిన జోగు వెంకటి దగ్గరికి వెళ్ళగానే సిలిండర్ పేలి బయంకరమైన బాంబు శబ్దంలా వచ్చి పైనకు మంటలు చెలరేగగా అతని తీవ్ర గాయాలయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రేఖ నాగేశ్వర రావు తీవ్ర గాయాలైన వెంకటిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళారు.దీంతో 5 కుటుంబాల భాదితులు పిరాని సాయిలు కూడు గుడ్డలతో పాటు 25 వేల నగదు మంటల్లో కాలిపోయాయని తెలిపారు. పిరాని రాములు ,పిరాని దాసు , కర్రోల స్వామి , కర్రోల ఏసు , మంటల్లో బంగారం , వెండి , వంట సామాను , బట్టలు ,రేషన్ కార్డులు, బీరువా పూర్తిగా కాలిపోయాయని రోధిస్తు చేప్పారు. మా ప్రాణాలు తప్ప సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డామని పిల్లపాపలతో విలపించారు. ఈ ఐదు కుటుంబాలు రోజు కూలి పని చేసుకుని పూట గడిపే వాళ్ళమని పూర్తిగా కలిపోయిన మంటలను చూస్తు పూట గడవని దీన స్థితిని చూస్తు కన్నీరు మున్నిరయ్యారుచుట్టు ప్రక్కల వారు మంటలను చూసి సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించగా మంటలు ఆర్పడం జరిగింది.అప్పటికే పూరి గుడిసేలు పూర్తిగా కాలిపోయాయి.ఈ విషయం తెలుసుకున్న మండల తహశీల్దార్ సత్య నారాయణ , ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని పరశీలించారు.5 పూరి గుడిసేలు పూర్తిగా కాలిపోయాయని మొత్తం ఆస్తి నష్టం 6 లక్షల 28 వేల 690 రూపాయల భారి నష్టం వాటిల్లిందని అన్నారు.భాదితులకు ప్రభుత్వం ధ్వారా తక్షణ సహాయం కింద 10 కిలోల బియ్యం , నాలుగు వేల రూపాయల నగదు అందచేస్తున్నట్లు తెలిపారు. భాదిత కుటుంబాలకు ధ్వారకా చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలతో నిత్యవసర సరుకులు అందచేశారు.జెడ్పిటిసి లావణ్య రెడ్డి భాదితులను అడిగి తెలుసుకున్నారు.మెదక్ , హవేలిఘనపూర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంజాగౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ సురేఖ నాగేశ్వర రావు , ఎంపిటిసి ,మండల రెవేన్యూ అధికారి శ్రీహరి , పంచాయితి సెక్రటరీ రమేష్ , విఆర్ఓ శివరాజ్ , తెలంగాణ జాగృతి విధ్యార్థి విభాగం అధ్యక్షులు వీరప్పగారి రమేష్ గౌడ్ , పిఆర్ఓ సంతోష్ , వార్డు మెంబర్ సాయాగౌడ్ , గ్రామస్తులు నారాగౌడ్ , యాకుబ్ , జైపాల్ ప్రభుత్వ పరంగా భాదిత కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

దారులన్నీ మోతిమాత ఉత్సవాల వైపు

- అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు
- పాల్గొన్న పలువురు ప్రముఖులు
- ట్రాఫిక్‌కు అంతరాయం
- ఏర్పాట్లు బాగా లేవని తహసీల్దార్‌ను నిలదీసిన స్థానిక ఎమ్మెల్యే గీతారెడ్డి
- మోతిమాత అమ్మవారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే గీతారెడ్డి



ఆలయంలో భక్తుల రద్దీ



మోతిమాత అమ్మవారి దర్శించుకోవాడానికి వస్తున్న ఎమ్మెల్యే గీతారెడ్డి



ఆలయా సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే





పూజ చేస్తున్న ఎమ్మెల్యే గీతారెడ్డి

జహీరాబాద్ , జనవరి 2, మనం న్యూస్ః ఎంతో పవిత్రమైన, దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ మోతిమాత ఉత్సవాలకు మంగళవారం వేలాధి మంది భక్తులు పాల్గొని దర్శించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు ఉప్పర్‌పల్లి తండా వైపు పయనమయ్యారు. జహీరాబాద్ నుంచి దేవాలయం వరకు ట్రాఫిక్ స్తబంచి పోవడంతో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఉత్సవాలకు వచ్చే బక్తులకు వాహనాలు నిలుపేందుకు స్థలంలేక ఆరుబయట పార్క్ చేశారు. ఈ ఉత్సవాలకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గీతారెడ్డి, ఎమ్మెల్సీ ఫరిదోద్దిన్, ఎమ్మెల్సీ రాములు నాయక్, కర్ణాటక రాష్ట్రం చించోలి ఎమ్మెల్యే ఉమేష్‌జాదు. తదితరులు ప్రముఖులు, మోతిమాతను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు కిషన్‌పవర్ ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిఎస్పీ నల్లమల్ల రవి ఆధ్వర్యంలో సిఐ సదానాగరాజు, ఎస్‌లు భారీ బందోబస్తు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గాని, జోజన విషయంలో గాని ఏర్పాట్లు సక్రమంగా లేవని ఎమ్మెల్యే గీతారెడ్డి మొగుడంపల్లి తహాసీల్ధార్ రాదాబాయిని నిలదీశారు. ఏర్పాట్లు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువరు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిలిప్‌చెడ్ మండలంలో ఉపాధ్యాయులు లేని పాఠశాల

పాఠశాలకు ఉపాధ్యాయులు కరువు

పిల్లలకు నెల రోజుల నుండి పాఠాలు నేర్పని ఉపాధ్యాయులు

పాఠశాలకు తాళం వేసిన సర్పంచ్ భర్త



పాఠశాల పిల్లలు



పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

చిలిప్‌చెడ్ , జనవరి 2 , మనం న్యూస్ , చిలిప్‌చెడ్ మండల పరిధిలోని చండూర్ గుజిరి తాండాలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేని సంఘటన మంగళవారం నాడు చోటు చేసుకుంది.కాగ తాండావాసులతో కలిసి చండూర్ గ్రామ సర్పంచ్ భర్త పాఠశాలకు తాళం వేయడం జరిగింది.ఈ సందర్భంగా చండూర్ గ్రామ సర్పంచ్ భర్త రాజు మాట్లాడుతూ పాఠశాలలో 32 మంది విధ్యార్థులు ఉన్నారని నెల రోజుల నుండి ఉపాధ్యాయలు పాఠశాలకు రావడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు.పిల్లలు బడికి రావడం పోవడం తప్ప నేర్చుకున్నది ఏమి లేదని అన్నారు.పాఠశాలకు ఉపాధ్యాయులు రాకపోవడం దారుణమని అన్నారు.పలుమార్లు ఎంఈఓ చంద్రశేఖర్‌కు ఈ విషయమై కోరగా పట్టించుకోక పోవడం ఎంత వరకు సమంజసమన్నారు.ఉపాధ్యాయులు వచ్చేదెన్నడో పిల్లలకు పాఠాలు నేర్పేదెన్నడో అని తాండావాసులు ప్రవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని తెలిపారు.తండాలోనే సర్పంచ్ ఉండడం అదే పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం శోచనీయం.